RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 292, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 మంగళవారం - 21 - జనవరి - 2025 , వెల రూ.5/-



## ప్రేమను తెంచుకునేందుకు.. ప్రియుడికి విషమిచ్చి చంపిన మహిళకు మరణశిక్ష

- కేరళలో శరణ్ రాజ్ అనే ప్రియుడిని చంపిన ప్రేయసి గ్రీష్మ
- తనతో రిలేషన్‌షిప్‌ను ముగించేందుకు ఒప్పుకోలేదని ఘాతుకం
- లవర్‌తో పెస్టిసైడ్ కలిపిన డ్రింక్ తాగించి చంపేసిన ప్రియురాలు



2లో

## కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు.. సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందన

- మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం
- కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది
- కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారు



2

## సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి బిగ్ రిలీఫ్

అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలపై పరువునష్టం కేసు

పరువునష్టం కేసు వేసిన బీజేపీ కార్యకర్త

బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరన్న రాహుల్ తరపు న్యాయవాది



2లో

## జగన్ మీకు దత్తపుత్రుడు... 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్

అమిత్ షాపై షర్మిల ఫైర్

వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అన్న అమిత్ షా

రాష్ట్రంలో విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అన్న షర్మిల

దమ్ముంటే వైసీపీ పాలనపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని సవాల్

అమరావతి: కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమిత్ షా వ్యాఖ్యలు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అని అమిత్ షా అన్నారని... ఐదేళ్ల పాటు విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అని ప్రశ్నించారు. "ఆ ఐదేళు కేంద్రంలో ఉన్నది మీరే కదా? రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను

# ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్‌ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఎంపిక

## వచ్చే నెలలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

### రేవంత్ రెడ్డికి కీలక బాధ్యతలు.. రాహుల్ ఆలోచన అదేనా..!

మొత్తం 40 మందితో జాబితా విడుదల

గ్యారంటీల ప్రచార బాధ్యతలను రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అప్పగించింది



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కీలక బాధ్యతలను అప్పగించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం యోచిస్తోంది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్లారు. అక్కడి నుంచి రాగానే ఢిల్లీ ఎన్నికల ప్రచారంలోకి ఆయన దిగనున్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ అగ్రనాయకత్వం కీలక బాధితులు అప్పగించేందుకు సిద్ధమవుతోంది. వచ్చే నెలలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్‌ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఎంపిక చేసింది. మొత్తం 40 మందితో జాబితా విడుదల చేసింది. తాజాగా ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన రెండు కీలక హామీలను రేవంత్ పీసీసీ చీఫ్‌తో కలిసి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో గ్యారంటీల ప్రచార బాధ్యతలను రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అప్పగించింది. ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ..



2

## మార్స్ పై రాత్రి ఎలా ఉంటుంది?...

నాసా రోవర్ తీసిన వీడియో!

పౌర్ణమి వంటి సమయంలో వెన్నెల వెలుగులు ఉంటే... అమావాస్యకు చిమ్మ చీకటి అలుముకుంటుంది

మరి అంగారక గ్రహంపై రాత్రి ఎలా ఉంటుందనే వీడియోను నాసా విడుదల చేసింది

## శాసనసభల తక్కువ సమావేశాలు ఆందోళనకరం

ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సభాపతులకు ఆయన విజ్ఞప్తి

85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం (ఎఐపిఒసి) ప్రారంభ సమావేశంలో బిర్లా ఆ వ్యాఖ్యలు



వివరాలు 2లో..

ఢిల్లీ: శాసనసభల సమావేశాల సంఖ్య తగ్గుతుండడం పట్ల లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సభాపతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం (ఎఐపిఒసి) ప్రారంభ సమావేశంలో బిర్లా ఆ వ్యాఖ్యలు చేశారు.



## తెలంగాణలో మద్యం ప్రియులకు షాక్.. తగ్గుతున్న బీర్ల నిల్వలు

హైదరాబాద్: తెలంగాణలో బీర్ల నిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం గోడౌన్‌లో లక్ష కేసులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 8 వరకు సుమారు 84 లక్షల కేసులు ఉండగా క్రమేపి బీర్ల స్టాక్ తగ్గుతోంది. మరో రెండు, మూడు రోజులు మేనేజ్ చేయొచ్చని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. మిగతా..2లో

## కటింగ్‌లు, కటాఫ్‌లు మినహా..

### ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమాజానికి ఒరిగిందేమిటి..?



వివరాలు 2లో..

హైదరాబాద్ : కాంగ్రెస్ ఏడాది పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు కోతలు, కటాఫ్‌లు పెడుతూ.. అభివృద్ధిని గాలికి వదిలేశారని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణమాఫీ, రైతు భరోసా, సాగునీళ్లు, కరెంట్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, తులం బంగారం, మహాలక్ష్మి రూ. 2500, ఆసరా పెన్షన్లు, రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, జాబ్ క్యాలెండర్, ఏడాదిలో 2 లక్షల



వివరాలు 2లో..

## దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రులు

మంత్రులతో కలిసి స్విట్జర్లాండ్ పర్యటన

జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో కలిసిన రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు

తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్



2

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024.. ప్రకటించిన రాజ్ భవన్

- అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడి
- వివిధ రంగాలలో సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం
- ఈనెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు

# పంచాయతీరాజ్‌పై పవన్ సమీక్ష.. కీలక నిర్ణయం


- గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలి

గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు..

- ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు ఇవ్వనున్నారు..
- గ్రేడ్ల ఆధారంగా సిబ్బంది కేటాయింపు ఉంటుంది



అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈ రోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేశారు..గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు.. ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు ఇవ్వనున్నారు.. గ్రేడ్ల ఆధారంగా సిబ్బంది కేటాయింపు ఉంటుందని.. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని.. అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి



సమస్యను అధిగమించాలని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన మిగతా..2లో

శుభోదయ

మంగళవారం - 21 - జనవరి - 2025

# బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం



తెలంగాణభవన్: తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి , మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలకు తాజాగా జగదీష్ రెడ్డి కౌంటిరచ్చారు. కోమటిరెడ్డిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. కేటీఆర్‌ను చూస్తేనే ముఖ్యమంత్రి, మంత్రులు భయపడిపోతున్నారంటూ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలంగాణభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణలో రైతులను చూసి కాంగ్రెస్ పార్టీ భయపడుతోంది. కేటీఆర్‌ను చూసి సీఎం, మంత్రులు భయపడుతున్నారు. పోలీసుల సూచన మేరకు 12వ తేదీన జరగాల్సిన నల్గొండ రైతు దీక్షను వాయిదావేశాం. ఎక్కడి నుండి ఒత్తిడి వచ్చిందో పోలీసులు పర్మిషన్ రిజెక్ట్ చేశారు. కోమటిరెడ్డి వలనే పోలీసులు అనుమతి రద్దు చేశారు. నల్గొండ సభకు పర్మిషన్ ఇవ్వాలని హైకోర్టుకు వెళ్ళాము. హైకోర్టు సూచనతో ముందుకు వెళ్తాం. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెత్త మాటలు మాట్లాడుతున్నారు. పోలీసులు లేకుండా, సెక్యూరిటీ లేకుండా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లాలో ఎక్కడికైనా వెళ్లి రాగలరా?. ఎప్పుడు దొరుకుతారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రైతుల ధాన్యం కొనే వరకు మేము కల్లాల్లోనే ఉన్నాం. మిల్లర్లతో కుమ్మక్కు అయ్యి రైతులను దళారులకు కాంగ్రెస్ నేతలు అప్పచెప్పారు. కేటీఆర్ నల్గొండ వస్తుంటే కోమటిరెడ్డికి ఎందుకు అంత భయం?. నల్గొండ క్లాక్ టవర్ వద్దనే అన్ని రాజకీయ పార్టీలు కార్యక్రమాలు చేస్తాయి. సీఎం, మంత్రులు హైదరాబాద్ నగరంలో ఈడీ ఆఫీసు, రాజ్‌భవన్ ముందు ధర్నా చేస్తే ప్రజలకు ఇబ్బంది కలగలేదా?. కోమటిరెడ్డిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. నల్గొండ జిల్లా అభివృద్ధిపై నాతో చర్చ చేసే దమ్ము కోమటిరెడ్డికి ఉందా?. కాంగ్రెస్ పాపాలతోనే జిల్లాలో ఫ్లోరిన్ మహమ్మారి పుట్టింది. నేను జిల్లాలో చేసిన అభివృద్ధి చూడటానికి కోమటిరెడ్డి జీవిత కాలం సరిపోదు. సొంత నియోజకవర్గాలను కోమటిరెడ్డి అభివృద్ధి చేసుకోలేదు. యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఆపేస్తా అని కోమటిరెడ్డి చెబుతున్నారు. ఆయన స్పృహలో ఉండి మాట్లాడటం లేదు. సరైన పోటీ లేక నల్గొండలో కోమటిరెడ్డి గెలిచారు. భూపాల్‌రెడ్డి దెబ్బకు నల్గొండలో ఓటమి తప్పలేదు. మంత్రి ఎవరి దగ్గర ఎంత వసూలు చేశారో అన్ని విషయాలు నా దగ్గర ఉన్నాయి. చేతగాక పోలీసుల చేత పర్మిషన్ రద్దు చేయించారు. మీరు 20,30 ఏళ్ళు ఎమ్మెల్యేలుగా ఉండి ఆస్తులు పెంచుకున్నారు. కాంగ్రెస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు, మంత్రి కోమటిరెడ్డి.. నల్లగొండలో బీఆర్ఎస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన నేతలు జిల్లాకు ఎలా వస్తారు?. రేసుల మొనగాడు దీక్ష చేస్తే రైతులు నమ్మే పరిస్థితిలో లేరు. మూడు ఫీట్లు ఉన్న వ్యక్తి మూడువేల ఓట్లతో గెలిచాడు. బీఆర్ఎస్ పార్టీ బొందలగడ్డ పార్టీ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## జగన్ మీకు దత్తపుత్రుడు...
## 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్



రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా 5 ఏళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? ఇష్టారాజ్యంగా రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? సొంత బాబాయి హత్య కేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే... కేంద్ర హోం మంత్రిగా మౌనంగా ఎందుకున్నారు? భారీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా?" అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు జగన్ మీకు దత్తపుత్రుడు, ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ, పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్, రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్ అని షర్మిల దుయ్యబట్టారు. మీ ఇష్టారాజ్యంగా 5 ఏళ్లు వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారని అన్నారు. 2019-2024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్ అయితే... కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమేనని షర్మిల చెప్పారు. 10 ఏళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి, ఇప్పుడు అండగా ఉంటాం, రూ. 3 లక్షల కోట్లు ఇస్తాం, పూర్వవైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనమని అన్నారు. మీ వ్యాఖ్యలకు మీరు కట్టుబడి ఉంటే, మీకు దమ్ముంటే... గత ఐదేళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## అమెరికా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా..
## అక్రమ వలసలపై ట్రంప్ సంచలన ప్రకటన




వాషింగ్టన్: మూడో ప్రపంచ యుద్ధం రాకుండా ఆపేస్తానని, చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపిస్తానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా మరికొన్ని గంటల్లో ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ డీసీలో నిర్వహించిన 'మేక్ అమెరికా గ్రేట్ ఎగెయిన్ విక్టరీ ర్యాలీని ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. ర్యాలీకి చాలా మంది స్నేహితులు, మద్దతుదారులు, నిజమైన అమెరికన్ దేశభక్తులు హాజరైనందుకు సంతోషంగా ఉందన్నారు. మన దేశాన్ని మనం తిరిగి స్వాధీనం చేసుకోబోతున్నాం. రేపు మధ్యాహ్నం నాటికి నాలుగేండ్ల అమెరికా క్షీణతకు తెరబడపోతున్నది. అమెరికన్ బలం, శ్రేయస్సు, గౌరవం, గర్వంతో సరికొత్త రోజును ప్రారంభించబోతున్నాం. తాను ప్రమాణ స్వీకారం తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మన దేశంపై అక్రమ వలసదారుల దండయాత్ర ఆగిపోతుంది. సరిహద్దుల నుంచి అక్రమంగా ప్రవేశించడాన్ని ఆపేస్తాం. ఇక మన సంపదను మనమే అనుభవిస్తాం. అక్రమంగా వలస వచ్చిన వేలాది మందిని బలవంతంగా సాగనంపే కార్యక్రమం అమెరికా చరిత్రలోనే భారీగా మొదలు పెడతాం. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం. టిక్‌టాక్ యాప్‌ను మళ్లీ తీసుకొచ్చాం. మన ఉద్యోగాలు చైనాకు పోవడానికి వీల్లేదు. అందుకే టిక్‌టాక్ యాప్‌లో అమెరికా ప్రభుత్వం 50 శాతం భాగస్వామ్యం తీసుకుంటుంది. మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిలువరిస్తా. మూడో ప్రపంచ యుద్ధాన్ని నిలువరిస్తా. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తా. మధ్య ప్రాశ్చంలో శాంతి నెలకొనేలా చేస్తా. అధికారం చేపట్టకముందే ట్రంప్ ఎఫెక్ట్‌తో ఇప్పటికే కొన్ని పనులు జరిగిపోతున్నాయి. ఇది నా ప్రభావం కాదు. మీ అందరి ఎఫెక్ట్ అన్నారు. కాగా, టిక్‌టాక్‌ను తిరిగి ప్రారంభిస్తున్నామన్న ట్రంప్ ప్రకటనపై షార్ట్ వీడియో యాప్ కంపెనీ ధన్యవాదాలు తెలిపింది. బైడెన్ ప్రభుత్వ నిర్ణయంతో శనివారం నుంచి అమెరికాలో టిక్‌టాక్ యాప్ సేవలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. తాను అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత టిక్‌టాక్ యాక్సెస్‌ను పునరుద్ధరిస్తామని ట్రంప్ ప్రకటించారు. విక్టరీ ర్యాలీలో ప్రసంగిస్తూ టిక్‌టాక్‌లో అమెరికా 50 శాతం భాగస్వామ్యం తీసుకుందని చెప్పారు. దీంతో తమకు భరోసా ఇచ్చినందుకు ఈ చైనా కంపెనీ కృతజ్ఞతలు తెలిపింది.

# శాసనసభల తక్కువ సమావేశాలు ఆందోళనకరం

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ శాసనసభ తన పూర్తి ఐదు సంవత్సరాల హయాంలో కేవలం 74 సమావేశాలు నిర్వహించిందనే వార్తల మధ్య ఆయన ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో అంతరాయాల యోచన పట్ల కూడా లోక్‌సభ స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సభ గౌరవాన్ని పరిరక్షించేందుకు మార్గదర్శక సూత్రాలు రూపొందించవలసిందిగా రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'స్టాండింగ్ కమిటీలు మినీ పార్లమెంట్‌లు. వాటి పని తీరును పటిష్ఠం చేయవలసిన ఆవశ్యకత ఉంది' అని ఓమ్ బిర్లా సూచించారు. 85వ ఎఐపిఒసికి రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, దేశం అంతటి నుంచి రాష్ట్ర శాసనసభల అధిపతులు హాజరయ్యారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సోమవారం ఉదయం ఓమ్ బిర్లాతో భేటీ అయ్యారు. కానీ '75వ రాజ్యాంగ వార్షికోత్సవం: రాజ్యాంగ విలువల పటిష్ఠతలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల కృషి' అంశంపై రెండు రోజుల సమ్మేళనానికి ఆయన విచిత్రంగా గైర్‌హాజరయ్యారు. పిఆర్ఎస్ లెజిస్లేటివ్ అధ్యయనం ప్రకారం, కాలపరిమితి ముగుస్తున్న ఢిల్లీ శాసనసభ తన ఐదు సంవత్సరాల హయాంలో 74 సమావేశాలు నిర్వహించింది. అంటే సగటున ఏడాదికి 15 రోజుల సమావేశం అయిందన్నమాట. సభ సమావేశమైన రోజుల్లో అది సగటున మూడు గంటలు భేటీ అయింది. సభ తన హయాంలో కేవలం 14 బిల్లులు ఆమోదించింది. పూర్తి కాలం పనిచేసిన గత ఏ అసెంబ్లీకైనా అది అత్యల్ప సంఖ్య.

## పంచాయతీరాజ్‌పై పవన్ సమీక్ష.. కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి



గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో.. తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అయితే, ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రివర్యులు నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదించనున్నారు.

## ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్‌ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఎంపిక

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. కీలకమైన హామీలను ఇవ్వడం ద్వారా అధికారంలోకి రావచ్చని భావిస్తోంది. అధికారంలో ఉన్న ఆప్‌పై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ఐదు కీలక హామీలను ఇస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, పార్టీ అధికారంలోకి వస్తే వీటిని అమలు చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఏపీ తెలంగాణకు చెందిన పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి నియమిస్తోంది. తాజాగా స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సోనియా, రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంకతో సహా మొత్తం 40 మంది వరకు ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనూ రేవంత్‌కు స్టార్ క్యాంపైనర్‌గా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించింది. ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా భావించడంతో గ్యారంటీల గురించి ప్రచారం చేయడంతో పాటు పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం పనిచేయాలని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి సూచించారు ఇప్పుడు ఢిల్లీ వేదికగా రేవంత్ పార్టీ కోసం ప్రచారం చేయనున్నారు.

## కటింగ్‌లు, కటాఫ్‌లు మినహా.. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమాజానికి ఒరిగిందేమిటి..? : కేటీఆర్

మొదటి పేజి తరువాయి



ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు రూ. 25 వేల పెన్షన్, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రైతులకు రూ. 3 లక్షల వడ్డీ లేని రుణం, భూమి లేని రైతులకు సైతం రైతు బీమా, నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్.. రూ. 10 లక్షలు వడ్డీ లేని రుణం, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం, ఆశా కార్యకర్తలకు రూ.18 వేల వేతనం, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ. 10 వేలకు పెంపు, 50 ఏళ్లు పైబడిన జానపద కళాకారులకు రూ. 3 వేల పెన్షన్, రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనం, కమిషన్, ఆర్టీసీ విలీన ప్రక్రియ, ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12 వేలు, విద్యార్థులకు ఫ్రీ ఇంటర్‌నెట్, కౌలు రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.15 వేలకు రేవంత్ రెడ్డి సర్కార్ కటింగ్ పెట్టిందని కేటీఆర్ తెలిపారు. 200 యూనిట్లు ఉచిత కరెంట్ కటాఫ్, రూ.500 గ్యాస్ సిలిండర్, రైతుకూలీలకు ఏడాదికి రూ.12 వేలు, ఆఖరుకు ఇందిరమ్మ ఇళ్లకు కటాఫ్, పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లకు కటాఫ్ ఎందుకు..? అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు కట్టించి ఎందుకు ఇవ్వరు..? డబుల్ బెడ్రూంలకు మూడు రంగులు వేసి మురిపిస్తున్న కాంగ్రెస్ సర్కార్ అని కేటీఆర్ విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## మార్స్ పై రాత్రి ఎలా ఉంటుంది?...

చీకటి పడిందంటే.. ఆకాశంలో చందమామ, నక్షత్రాలు కనువిందు చేస్తాయి. పౌర్ణమి వంటి సమయంలో అయితే వెన్నెలతో కాస్త వెలుగు ఉంటే... అమావాస్య సమయంలో చీకటి దట్టంగా అలుముకుంటుంది. మరి మన సౌర కుటుంబంలో జీవం ఉనికి ఉండే అవకాశమున్న మార్స్ (అంగారకుడి)పై రాత్రి ఎలా ఉంటుందో తెలుసా? దీనికి సంబంధించి మార్స్ పై తిరుగాడుతున్న నాసా రోవర్ 'క్యూరియాసిటీ' అద్భుతమైన వీడియోలను చిత్రీకరించింది. వాటిని నాసా ఎక్స్ (ట్విట్టర్)లో 'క్యూరియాసిటీ' పేరిట ఉన్న ఖాతాలో పోస్టు చేసింది.

వాతావరణం లేకపోవడంతో...

భూమిపై మనం వాడే విద్యుద్దీపాల వెలుగు కారణంగా ఆకాశం సరిగా కనిపించదు. అందుకే నగరాలకు దూరంగా కొండలు, గుట్టల ప్రాంతాలకు వెళ్లి ఆకాశాన్ని పరిశీలిస్తూ ఉంటారు. అంగారకుడిపై ఈ సమస్య లేదు. పైగా భూమితో పోలిస్తే అంగారకుడిపై వాతావరణం చాలా పలుచగా ఉంటుంది. అందువల్ల అంతరిక్షం నుంచి వచ్చే వెలుగు నేరుగా ప్రసరిస్తూ ఉంటుంది. దీనితో అంగారకుడిపై రాత్రిపూట కూడా కొంత మేర వెలుతురు కనిపిస్తుంది. నక్షత్రాలు అయితే మరింత స్పష్టంగా అత్యంత ఎక్కువ సంఖ్యలో కనిపిస్తాయి.

## సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి బిగ్ రిలీఫ్

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. లోక్ సభ ఎన్నికలకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి రాహుల్ పై పరువునష్టం కేసు నమోదయింది. ఈ కేసులో రాహుల్ పై క్రిమినల్ విచారణను నిలిపివేస్తున్నట్టు సుప్రీంకోర్టు తెలిపింది. రాహుల్ పై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా వేసిన పరువునష్టం కేసును కొట్టివేసింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించింది. రాహుల్ తరపున సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరని... ప్రాక్సీ పార్టీ ద్వారా ఫిర్యాదు చేయలేమని చెప్పారు. ఇదే విషయాన్ని న్యాయస్థానాలు అనేక తీర్పుల ద్వారా వెల్లడించాయని తెలిపారు.

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024..
## ప్రకటించిన రాజ్ భవన్

హైదరాబాద్: గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాలలో సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈనెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో గత ఐదేళ్లుగా ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిబా పురస్కారాలు ఇవ్వనున్నట్టు గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీలలో ఈ అవార్డులు ఉంటాయన్నారు. అవార్డు కింద రూ.2లక్షలు, జ్ఞాపిక అందజేయనున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన వారిని పరిశీలించినట్టయితే.. దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలంపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ పాండు రంగరావు, పి.బి.కృష్ణా భారతి సంయుక్తంగా, ధృవాంశ్ ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ లు ఎంపికయ్యారు.

## కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు..
## సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందన

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నేను సంతృప్తి చెందలేదు. మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం. కానీ కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది' అని అన్నారు. కాగా, గత ఏడాది ఆగస్ట్ 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా తీసుకున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. ఒకవేళ కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారని అన్నారు. మరోవైపు సీబీఐ దర్యాప్తును మమతా బెనర్జీ ప్రశ్నించారు. 'వారు (సీబీఐ) దర్యాప్తు ఎలా నిర్వహించారో మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేసిన ఇలాంటి అనేక కేసుల్లో మరణశిక్ష విధించారు. ఈ శిక్ష పట్ల నేను సంతృప్తి చెందలేదు. మరణశిక్షను డిమాండ్ చేస్తున్నాం. మాకు న్యాయం కావాలి' అని అన్నారు.

## దావోస్ లో కలుసుకున్న
## తెలుగు రాష్ట్రాల సీఎంలు..

హైదరాబాద్/అమరావతి: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అరుదైన కలయికకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విదేశీ పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లారు. ఇదే సదస్సులో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి దావోస్ కు వెళ్లారు. విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో విమానాశ్రయంలోనే ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చంద్రబాబు కలుసుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. అనంతరం రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇరువురు సీఎంలు చర్చించుకున్నారు.

## తెలంగాణలో మద్యం ప్రియులకు షాక్..
## తగ్గుతున్న బీర్ల నిల్వలు

హైదరాబాద్: తెలంగాణలో బీర్ల నిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం గోడౌన్‌లో లక్ష కేసులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 8 వరకు సుమారు 84 లక్షల కేసులు ఉండగా క్రమేపి బీర్ల స్టాక్ తగ్గుతోంది. మరో రెండు, మూడు రోజులు మేనేజ్ చేయొచ్చని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. పాత బకాయిలు ఇవ్వకపోవడంతో బీర్ల స్టాక్‌ను యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) సంస్థ నిలిపివేసిన సంగతి తెలిసిందే. తెలంగాణలో కొత్త బీర్ బ్రాండ్లు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రిజిస్టర్ కానీ కంపెనీలను తీసుకొస్తే ఇబ్బందులు తప్పవని డిస్ట్రిబ్యూటర్లు అభిప్రాయపడుతున్నారు. గోడౌన్‌లో ఉన్న స్టాక్‌ను విడుదల వారీగా ప్రభుత్వం విడుదల చేస్తోంది. తాము తయారు చేసే బీర్లను ఇక నుంచి తెలంగాణలో సరఫరా చేయబోమని యూబీ సంస్థ ప్రకటించింది. బేసిక్ ధరలు పెంచలేదని, బిల్లులు పెండింగ్‌లో ఉన్నందున బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్టు కంపెనీ నిబంధనల ప్రకారం...ఎన్ఎస్ఈ, బీఎస్ఈ (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్)లకు సమాచారం ఇచ్చింది. రాష్ట్రంలో నాలుగైదు బ్రాండ్ల బీర్లకు మంచి మార్కెట్ ఉంది. అందులో యూబీ తయారు చేసే కింగ్‌ఫిషర్ బీర్లదే సింహభాగం. మొత్తం తెలంగాణ మార్కెట్‌లో 72 శాతం వరకు ఈ బ్రాండ్‌దే ఉంటుందని అంచనా. ఈ బీర్లు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)కు సరఫరా చేసినందుకుగాను కేస్‌కు రూ.289 చొప్పున తయారీదారులకు చెల్లిస్తారు. ఈ బేసిక్ ధర పెంచాలన్న డిమాండ్ ఎక్సైజ్ శాఖలో చాలా కాలంగా వినిపిస్తున్నా, అమల్లోకి రాకపోవడంతో తాజా సమస్య ఏర్పడింది. 2019-20 నుంచి కంపెనీకి చెల్లించే బేసిక్ ధరలను తెలంగాణ ప్రభుత్వం సవరించలేదని, దీని కారణంగా భారీ నష్టాలు వస్తున్నాయని ఆ లేఖలో వెల్లడించారు. టీజీబీసీఎల్ చెల్లించాల్సిన పెద్ద మొత్తం పెండింగ్‌లో ఉందని, ఈ కారణంగానే తాము బీర్లు సరఫరా చేయడం లేదని స్పష్టం చేసింది.

## ప్రేమను తెంచుకునేందుకు.. ప్రియుడికి విషమిచ్చి చంపిన మహిళకు మరణశిక్ష



తిరువనంతపురం: కేరళలో బాయ్‌ఫ్రెండ్‌ను చంపిన గ్రీష్మ అనే యువతికి స్థానిక నెయ్యట్టింకర కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ఆమెకు సహకరించిన మామకు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. తనతో రిలేషన్‌షిప్‌ను ముగించేందుకు శరణ్ రాజ్ (23) ఒప్పుకోలేదని పెస్టిసైడ్ కలిపిన డ్రింక్ తాగించి గ్రీష్మ అతడిని చంపేసింది. 2022లో ఈ ఘటన జరగగా... అప్పుడు ఆమె వయసు 22 ఏళ్లు. ఆమె వయసు దృష్ట్యా శిక్ష తగ్గించాలన్న లాయర్ వాదనను న్యాయస్థానం తోసి పుచ్చింది. క్రూర నేరానికి పాల్పడి, సాక్ష్యాలను చెరిపేసి, దర్యాప్తును తప్పుదోవ పట్టించిందని, ఆమె వయసును పరిగణనలోకి తీసుకోలేమని జడ్జి చెప్పారు. ఇక ప్రాసిక్యూషన్ నేరాన్ని రుజువు చేయడానికి సందర్భోచిత, డిజిటల్, శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడిందని కోర్టు పేర్కొంది. కాగా, ఇది అరుదైన కేసు అని, నిందితులకు ఉరిశిక్ష విధించాలని వాదించినట్లు బాధితుడి తరఫు న్యాయవాది వీఎస్ వినీత్ కుమార్ మీడియాతో అన్నారు. ఇది ఒక ఆదర్శప్రాయమైన తీర్పుగా ఆయన పేర్కొన్నారు. 2022లో గ్రీష్మ తన ప్రియుడు శరణ్ రాజ్‌కు పారాక్వాట్ అనే పెస్టిసైడ్ కలిపిన ఆయుర్వేద టానిక్‌తో విషమిచ్చింది. దాంతో అతని శరీరంలోని పలు అవయవాలు ఫెయిల్ కావడంతో 11 రోజుల తరువాత అతడు చనిపోయాడు. తమిళనాడుకు చెందిన ఆర్మీలో పనిచేసే ఓ వ్యక్తితో ఆమె పెళ్లి ఖాయం కావడంతో రాజ్‌తో తన రిలేషన్‌షిప్‌ను ముగించాలనుకుంది. కానీ, తమ సంబంధాన్ని ముగించేందుకు అతడు నిరాకరించడంతో గ్రీష్మ హత్యకు పథకం వేసింది. హత్యతో సహా భారతీయ న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల కింద గ్రీష్మ దోషిగా తేలింది. ఆమె మామ నిర్మలకుమారన్ నాయర్ సాక్ష్యాలను ధ్వంసం చేసిన కేసులో దోషిగా తేలాడు. అయితే, కస్టడీలోకి తీసుకున్న అతని తల్లి సాక్ష్యాధారాలు లేకపోవడంతో నిర్దోషిగా విడుదలైంది.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు





(నేటి శుభోదయ): 20 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ నడిగడ్డ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పశువుల పోషణకు అధిక ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు అన్నారు.





వినుకొండ మండలం నడిగడ్డ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు ఉత్పాదకతను పెంచి వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశు సంవర్ధన సేవలను అందుబాటులోకి తెచ్చిందని, వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జీవి ఆంజనేయులు కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త నాగ శ్రీను రాయల్ ,వెటర్నరీ అధికారులతో పాటు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్



తిరువూరు,జనవరి20(నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. తిరువూరు పట్టణ పరిధిలోని 15వ వార్డు ఇందిరా కాలనీ లో చేతి పంపు రిపేరు వచ్చి కాలనీ వాసులకు నీటి సమస్య ఏర్పడింది,సమస్యను తెలుసుకున్న వార్డ్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ దగ్గరుండి మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ మూడు దుర్గారావు,13వ వార్డు వైసిపి నాయకులు ఇనపనూరి రవి పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి : డాక్టర్ దిలీప్




20 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి **(నేటి శుభోదయ):** కారంపూడి మండలంలోని స్థానిక పట్టణం






లో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ దిలీప్ సోమవారం ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కారంపూడి సర్పంచ్ సరస్వతి- బాలు నాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ పాల్గొన్నారు.. అనంతరం డాక్టర్ దిలీప్ పశువులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి వచ్చే ఈనెల 31వ తేదీ వరకు ఈ శిబిరాలు జరుగుతాయన్నారు. మండలంలో రోజుకు ఒక గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పశువులు పెంచుకునే రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పశు వైద్య సిబ్బంది,బోగ్గరపు . బ్రహ్మం పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ - శైలజ దంపతులు



మంథని,జనవరి -20( నేటి శుభోదయ): మంథని పట్టణంలోని పవర్ హౌస్ కాలనీలో చింతపట్ల బుచ్చయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఆర్తి వ్యాపారి వివెల్ సేటు



అల్లుడు సందీప్ కుమార్ ఇటీవల మరణించగా వారిని పరామర్శించారు.మంథని మునిసిపల్ పరిధిలోని గంగాపురిలో అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల శంకర్, ఆడిచర్ల కనకయ్యలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ - శైలజ దంపతులు ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్ తదితరులు ఉన్నారు.

## దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి



**పామూరు(నేటి శుభోదయ): టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావును ఒంగోలులోని దామచర్ల క్యాంపు కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు**

# మంథని మున్సిపల్ కార్యాలయం లో సమావేశం

### మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ మున్సిపల్ చైర్మన్ పీ.రమ - సురేష్ రెడ్డి

మంథని,జనవరి -20( నేటి శుభోదయ): మంథని మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ముగిస్తున్నందున చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కౌన్సిల్ మీటింగ్ నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఈ సమావేశంలో 11, 13 వ వార్డు సంబంధించి ఎం.ఎన్.ఆర్ నగర్ (ముస్కుల నారాయణరెడ్డి నగర్), పోచమ్మ వాడ డబుల్ బెడ్ రూమ్ ఏరియాకి శివ నాగపూరి కాలనీ , 1వ వార్డు పవర్ హౌస్ కాలని ని శ్రీపాద కాలనీగా కొనసాగించుటకు, 1వ వార్డు శ్రీపాద కాలని 10 గుంటల ప్రభుత్వ






స్థలంలో 5 గుంటలు బీసీ కమిటీ హాల్, మరొక 5గుంటల లో తాత్కాలిక గోశాల ఏర్పాటు చేయుటకు, ఇతరత అంశాల మీద తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ....తెలంగాణ ఐటీ శాఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు అండ దండలతో మంథని ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమములో భాగంగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అభివృద్ధి పనులద్వారా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు కు రోడ్లు, డ్రైనేజీ ఒక కోటి రూపాయలు 13 వార్డులకు 13.95 కోట్ల రూపాయలు మంజూరి చేయించి ఇప్పటి వరకు 85 శాతం పనులను పూర్తి చేపించడం జరిగిందని తెలిపారు. మునిసిపల్ ఆఫీస్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ యందు సెగ్రి గేషన్ షెడ్, డి.ఆర్.సి.సి. కంపోస్ట్ షెడ్, ఆఫీస్ రూమ్, సెక్యూరిటీ రూమ్, టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్, ఆర్చీల నిర్మాణం కొరకు రూ. 9.20 కోట్లు మంథని పట్టణములో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు కొరకు రూ. 6.71 కోట్లు వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం వివిధ వార్డులలో సైడ్ డ్రైనులు మరియు సి.సి. రోడ్ల నిర్మాణము కొరకు రూ. 8.14 కోట్లు మంథని మున్సిపాలిటీ లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారముతో మొత్తం టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 38.00 కోట్ల రూపాయలు మంజూరి చేయించడం జరిగింది. నూతన హంగులతో బస్టాండ్ విస్తరణ కొరకు 95 లక్షలు మంథని గోదావరి నది వంతెన నిర్మాణం కొరకు 135 కోట్ల రూపాయలు మంజూరి చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ - సురేష్ రెడ్డి, వైస్చైర్మన్ శ్రీపతి బానయ్య, వార్డు కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి-పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర -శంకర్, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ-రమేష్, చొప్పకట్ల హనుమంతరావు, వీకే. రవి, వేములక్ష్మి-సమ్మయ్య పాల్గొన్నారు.

# గ్రామసభల ను విజయవతంగా నిర్వహించాలి...

### ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు.
### గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి..
### చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి, ఇది నిరంతర ప్రక్రియ...
### గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి..
### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 20, (నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి




నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు,ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీల కు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు...

### ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి
### హెల్మెట్ ధరించాలి -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్



మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, జనవరి నేటి శుభోదయ): రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.... వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జాహెద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## రెండు లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది




సాధనాల వీరేంద్ర**(నేటి శుభోదయ):** కూకట్పల్లి జనవరి 20, 2025 : గత నెల్లో ఫతేనగర్ డివిజన్ నాలాలో కొట్టుకుపోయి మృతి చెందిన షేక్ ముజ్మిల్ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. రూ. రెండు లక్షల రూపాయల చెక్కును మేయర్ విజయలక్ష్మి గారు సోమవారం తన కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారితో కలిసి ముజ్మిల్ తల్లిదండ్రులు షేక్ హుస్సేన్ హాలీం బేగం లకు అందజేశారు. బండి రమేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ధన సహాయం అందేలా చేశారు. దీంతో హుస్సేన్ దంపతులు బండి రమేష్ గారికి మేయర్ కు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అయాజ్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

### ఎం.వి.ఐ సంఘం వెంకట పుల్లయ్య.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, జనవరి 20, (నేటి శుభోదయ): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంల లో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**(నేటి శుభోదయ):** 20 జనవరి పల్నాడు జిల్లా గురజాల : గురజాల నియోజకవర్గం గురజాల పట్టణం నందు డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ రావు ఎం. సి హెచ్ మ్యారో సర్జరీ (నిమ్స్ గోల్డ్) మెడలిస్ట్. గుంటూరు పట్టణంలో ప్రముఖ వైద్యులు గుంటూరు పట్టణంలో కార్పొరేట్ హాస్పిటల్ నిర్మించి ఉన్న తన ఊరికి తన తోచినంత సహాయం చేయాలని చెప్పి కిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరం కి వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ మరియు నారదాసు సతీష్ కటికాల నాగేశ్వరరావు గురజాల





## కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన...
### రామగుండం సీపీ ఎం శ్రీనివాస్



మంథని / రామగుండం, చేరాలరవీందర్, జనవరి -20( నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు రామగుండము పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం రోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.



శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి వుంటుందని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో అనేది ముఖ్యమని, క్రీడల ద్వారా మీ శారీరక ధారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, పీజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చెయ్యాలి

### అధికారులతో సమీక్షా సమావేశం...
### అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,చేరాలరవీందర్,జనవరి -20 ( నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లాలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ లో గణతంత్ర





దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సోమవారం రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలి.... గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. ఏఎన్ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను పెద్దపెల్లి తహసిల్దార్ తో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్ సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 కార్యక్రమాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ కొరకు వేడుకల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి నాయకులు తాళ్లపల్లి నారాయణ గౌడ్ కు సన్మానం
### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్




మంథని / రామగిరి, చేరాలరవీందర్ నేత, జనవరి -20( నేటి శుభోదయ): మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం మంథని



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ లో జరిగిన కల్చర్ పోటీలో మూడువ బహుమతి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై వాసు



**(నేటి శుభోదయ):** 20 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి: లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే.. కఠిన చర్యలు తప్పవని కారంపూడి ఎస్సై వాసు అన్నారు. స్థానిక కారంపూడి పట్టణంలో.. కారంపూడి మీదగా వినుకొండ వెళ్లే రహదారిపై సోమవారం



సాయంత్రం పోలీస్ అధికారులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వాసు మాట్లాడుతూ 50 వాహనాలను తనిఖీలు చేయగా.. పది వాహనాలకు హెల్మెట్, లైసెన్స్ లేని వాహనాలను గుర్తించి.. జరిమానం విధించినట్లు ఎస్సై వాసు అన్నారు. అలాగే రహదారులపై లైసెన్స్, హెల్మెట్ లేకుండా.. దయచేసి వాహనాలు నడపవద్దంటూ హెచ్చరించారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరమని అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి.. తమ ప్రాణాలు పై తెచ్చుకొని.. కుటుంబాన్ని అనాధలను చేయొద్దు అంటూ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మమత పార్థివ దేహానికి నివాళ్లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని / రామగిరి, జనవరి -20( నేటి శుభోదయ): మంథని నియోజకవర్గం రామగిరి మండలం సెంటనారి కాలనీలో టీబీజీకేఎస్ నాయకులు మాదారపు కేశవరావు పుత్రిక మమత మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పనులను త్వరగా ప్రారంభించాలి: ఏపీఏ జి.యం



(నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి-20: అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు.సోమవారం జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గనిలోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్ లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు,ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న పాల్గొన్నారు.

# మాదిగ జాతి వ్యతిరేక శక్తులకు గుండెలపై దండోరా డబ్బులను మోగిద్దాం

### ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు రాయనుంతల సురేష్ మాదిగ



**(నేటి శుభోదయ):** 20 జనవరి పలనాడు జిల్లా మాచర్ల : ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ జరగనున్న మాదిగ జాతి వ్యతిరేక శక్తుల గుండెలపై దండోరా డప్పును ముగిద్దాం యాత్రకు తరలి రావాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డప్పు కళాకారుల సంఘం మాదిగ దండోరా కళాకారులారా కదలండి లక్ష డప్పుల వెయ్యి గొంతుల కవాతు కార్యచరణకు శ్రీకారం చుడదాం!

**జై మాదిగ అన్నయ్య,,**

చలో మాదిగ దండోరా ఉద్యమకారులారా మాదిగ మేధావులారా మాదిగ విద్యార్థులారా మాదిగ కవులారా కళాకారులారా కళ నాయకులారా రచయితలారా వాగ్గేయకారులారా !! దళిత సాహిత్య మాదిగ అక్షర మేధావులారా అందరం కదులుదాం మందకృష్ణ మాదిగ గారి ఉద్యమంలో భాగమై ఉద్యమిద్దాం కదలండి మాదిగలారా కథంతొక్కి లక్ష డప్పులు వేయ్యి గొంతులు జయప్రదం చేద్దాం, మూడు దశాబ్దాల నుండి దండోరా దరువు శబ్దాన్ని వినిపిస్తూ ప్రజలను మేల్కొల్పి ముందస్తు వాస్తవాన్ని వర్ణించే విలేకరిగా చరిత్ర చాటుకున్న



**జాతి మన మాదిగ జాతి జాంబావ జాతి!!**
**సమాజ శ్రేయస్సుకు సమ సమాజ**



**అంతరాలకు**
**ఆనాటి నుండి**
**ఈనాటి వరకు**
**ఒకె ఒక శబ్దం ఒక**
**నినాదం ఒకె ఒక**
**రణం ఒకె ఒక ఆయుధం**
**అదే మన మాదిగ డప్పుల**
**నిప్పుల శబ్దాల అలికిడి**
**మాదిగల డప్పుల శబ్దాల**
**దరువులతో**
**సమాజంలో జరుగుతున్న**
**అన్యాయాలపై**
**డప్పు సారదై వారదై దండోరా దరువుతో**
**ప్రజల పక్షమై దళిత డప్పు**
**నేనుసైతం అంటూ ప్రతి ఉద్యమానికి**
**ఊపిరి పోసేది మాదిగ దండోరా డప్పు**
**డప్పు శబ్దంతో లడాయి చేసి**
**ప్రజలకు వాస్తవాన్ని చెప్పే జాతి నీతి ఉన్న ఏకైక**
**జాతి మన మాదిగ జాంబావ చరిత్ర!!**
**అలాయ్ బలై ఆటలకు నా డప్పు దరువు**
**మన మాదిగ జాతి మన డప్పు**
**దండోరా దరువు ముందే ఉంటూ**
**అలసిపోతున్న ఉద్యమాలకు డప్పు**
**శబ్దంతో ఒక కొత్త ఉత్తేజాన్ని ఉధృతం**
**చేసి**
**దండోరా దరువై మోగుతుంది మాదిగల**
**చాటింపు చప్పుడై ప్రతి గుండె గుండెను**
**తట్టి లేపుతుంది**
**మన మాదిగ జాతి మాదిగ దండోరా డప్పు**
**మన డప్పు దరువుల శబ్దాల వని మన డప్పు!!**
**పెళ్లికి పెద్దదిక్కు మాదిగ డప్పు**
**పండగ పబ్బాలకు చాటింపు మాదిగ డప్పు**
**గ్రామపంచాయతీ రచ్చబండ మాదిగ డప్పు**
**నిద్రిస్తున్న పల్లెలకు కచ్చిర్ సాటింపు మన డప్పు**
**కన కన శబ్దాలతో పల్లె తల్లి ఒడిలో తొలికోడికూతై డప్పు**
**శబ్దంతో ప్రతి గడపగడపను తట్టి లేపుతుంది మన మాదిగ**
**డప్పు మన దండోరా దరువు!!!**
**అమ్ముడు పోనీ ఆయుధం మాదిగ డప్పు**
**అలసిపోని విప్లవ శబ్దం మాదిగ డప్పు**
**ఆగిపోని యుద్ధ నినాదం మాదిగ డప్పు**
**యుద్ధానికి సిద్ధమై సమరమై సాక్షమై**
**సాగిపోయేది మహ మాదిగ డప్పు**
**పల్లెలకు ప్రాణం మాదిగ డప్పు**




**పట్నానికి తీన్మార్ మాదిగ డప్పు**
**జాతరలో జనం మెచ్చేది మాదిగ డప్పు**
**జనంలో దండోరా ధరువై మోగేది మాదిగ డప్పు**
**జిందగీలా ఎవ్వని కడుపు కొట్టకుండా**
**చెప్పులు కుట్టి డప్పులు కొట్టిన చరిత్ర**
**దండోరా దరువు మాదిగదే**
**నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన శబ్దం డప్పు**
**మేము మాదిగలం మేము మహా ఆదిగలం ఎమ్మార్పీఎస్**
**సీనియర్ నాయకులు రాయనుంతల సురేష్ మాదిగ వెల్దుర్తి**

## సావిత్రిబాయి జాతీయ ప్రతిభా పురస్కారం అవార్డు పొందుకున్న
### శ్రీనిధి టెక్నో స్కూల్.




తిరువూరు, జనవరి 20 (నేటి శుభోదయ):-ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం. తిరువూరు పట్టణం లో ఉన్న శ్రీనిధి టెక్నో స్కూల్ లో ఉన్న ఉపాధ్యాయునిలు వై.పద్మావతి, ఎన్.కృష్ణవేణి లకు సావిత్రిబాయి జాతీయ ప్రతిభా పురస్కారం అవార్డు రాష్ట్రస్థాయిలో ఎంఎల్సీ లక్ష్మణ్ రావు చేతుల మీదుగా అందుకున్నారు.వై.పద్మావతికి గణిత శాస్త్రంలో 20 సంవత్సరాలు అనుభవం ఉంధీ అలాగే ఎన్. కృష్ణవేణి ఆంగ్ల బోధనలో 20 సంవత్సరాలు అనుభవం ఉంధీ. ఇ సందర్భంగా పాఠశాల ఆవరణలో వీరి ఇద్దరిణి అభినందించారు పాఠశాల కరస్పాండెంట్ ఎం.కిషోర్ బాబు, ప్రిన్సిపల్ ఆర్.వెంకట్ నారాయణ ఇ కార్యక్రమంలో శ్రీనిధి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోని అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ మనుగడులలో యువత కీలకపాత్ర అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు



సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** కూకట్పల్లి జనవరి 20, 2025.: కాంగ్రెస్ పార్టీ మనుగడులలో యువత కీలకపాత్ర అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు యువజన కాంగ్రెస్ నాయకులు మొయిన్ ఆరిఫ్ హమీద్ ఆధ్వర్యంలో మూసాపేటకు చెందిన పదుల సంఖ్యలో యువకులు ఆదివారం రాత్రి రమేష్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరందరికీ పార్టీ కండువా కప్పి అయన పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధిలో యువత చురుకుగా ఉండాలన్నారు ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరాలయం, ఘాట్‌రోడ్డు పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటాం
### రామలింగలేశ్వరాలయం, ఘాట్ రోడ్ పూర్తికి పాత కమిటీ, ఔత్సాహికులతో జీవీ సమీక్ష




**(నేటి శుభోదయ):** 20 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ : వినుకొండ కొండపై రామలింగలేశ్వరాలయం, ఘాట్ రోడ్ పూర్తిచేసి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రెండింటికి కావాల్సిన నిధులు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి దేవస్థానం నూతన కమిటీ ఏర్పాటుకు సోమవారం ముందడుగు పడింది. కొండపైన రామలింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం, ఘాట్ రోడ్ పూర్తికి పాత కమిటీ, ఔత్సాహికులతో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేవాలయ నిర్మాణానికి రూ.2 కోట్లు, ఘాట్ రోడ్ నిర్మాణానికి పూర్తయ్యే వరకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 2018 డిసెంబర్ 30న రామలింగేశ్వరస్వామి



ఘాట్ రోడ్డు కమిటీ పనులు ప్రారంభించిందని, వాటిని కొనసాగిస్తూ, ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందిస్తూ ఆలయ పునర్నిర్మాణం, ఘాట్‌రోడ్డు.. ఈ రెండు కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలతో పాటు పట్టణంలో ఆధ్యాత్మిక శోభ బాసిల్లేందుకు ఈ రెండు కీలక ప్రాజెక్టులు ముఖ్యమన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన దాసరి ఉష



( నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి :జూలపల్లి-20: స్వారో స్టూడెంట్ యూనియన్ ఎస్ ఎస్ యు జూలపల్లి మండల అధ్యక్షుడు ముదుంపల్లి ఉమాపతి నాన్న మదుంపల్లి లింగయ్య మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని చెపుతూ ఉష తరుపున తమ వంతు సహాయంగా 3000 రూ, ఇచ్చి సభ్యులకు సానుభూతి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శిపెల్లి కొమురయ్య , ప్రణీత్, నెరువాట్ల శ్యామల , అముదల అరుణ, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీల ఐక్యత వర్ధిల్లాలి....

### వడ్డీల ఆద్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం...

### మాజీ జడ్పీ.టి.సి.ముత్యాల రామారావు... - రేవు పెద్ద వెంకటేశ్వర్లు...



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ): వడ్డీల ఐక్యవేదిక ఆద్వర్యంలో రాబోవు కాలంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, రేవు పెద్దవెంకటేశ్వర్లు,స్పష్టంచేశారు. సోమవారం, వి.ఆర్.పురం మండలంలోని కె.వి.ఆర్. మెమోరియల్ డిగ్రీ కాలేజీలో సంఘ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మండలంలోని అన్నీ గ్రామాలకు సంబంధించిన వడ్డీకుల సోదరులు,కులవృద్ధులు, అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని,రానున్నకాలంలో వడ్డీల ఐక్యవేదిక సమక్షంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వడ్డీల ఐక్యత వర్థిల్లాలని ఈ





సమావేశంతీర్మానించడం జరిగినది, త్వరలోమండల,మరియు గ్రామాల వారీగా వడ్డీకుల సంఘాల ఏర్పాటు చేస్తామని తీర్మానించడం చేయడం జరిగిందన్నారు.ప్రతీ సమస్య పరిష్కారానికి ఈవేదిక ఉపయోగ పడుతుందన్నారు.ఉమ్మడి తూర్పు గోదావరి,ఉమ్మడి పశ్చిమ గోదావరి,జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసి వడ్డీ కులస్తుల సమస్యలు పరిష్కరం దిశగా అడుగులు వేస్తామని,వడ్డీ కులస్తులకు నికరంగా హాక్కుల సాధన దిశగా అడుగులు వేస్తామన్నారు. ప్రభుత్వం దృష్టికి వడ్డీ కులస్తుల సమస్యలుతీసుకువెళ్లి సమస్యల పరిస్కారానికి ముందుకు వెళ్తామన్నారు.వడ్డీల ఐక్యత కోసం అందరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ముత్యాల మల్లికార్జున రావు, ముత్యాల వర ప్రసాద్, పెట్ట భద్ర రావు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించి, గోల్డ్ కాయిన్స్ అందజేసిన యాదాల



పామూరు **(నేటి శుభోదయ):** పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జి అశ్విత 578, ఎన్ లక్ష్మీ ప్రణవి 571 లను అభినందించి వారికి గోల్డ్ కాయిన్స్



బహుమతిగా అందజేసిన పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్. ఈ సందర్భంగా యాదాల మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతి అందజేసిన ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఏ రామస్వామి, ఓగూరు ఏడుకొండలు, ఎస్ఎంసి చైర్మన్ గుత్తి కొండలరావు, మంచి కంటి మధుసూదన్ రావు, వార్డు సభ్యులు షేక్ జిలాని, షేక్ నాయబ్ రసూల్, బొప్పూరి రాజేష్, పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



( నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, రామగిరి-20 :- అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు కులాల సర్వే ( కుల గణన) ఆధారంగా రూపొదించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతుందని రామగిరి మండల మాజీ ఎంపీపీ అరే దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు.నిర్ణీత ధృవీకరణ తర్వాత, అర్హులైన సభ్యులందరికి కొత్త రేషన్ కార్డులు చేయబడతాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని వారన్నారు. అదే సమయములో ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారు.ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు జాబితాలో లేని వారు కొత్త రేషన్ కార్డు కోసం రామగిరి మండల పరిధిలోనీ గ్రామాలలో నిర్వహించే గ్రామసభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించ వచ్చు అని తెలిపారు.21-01-2025 బుధవారం పేట్,రాజాపూర్, పన్నూర్, రత్నపూర్,సింధిళ్ల 22-01-2025ఆదివారం పేట,లద్నాపూర్, పెద్దంపేట, వెంకట్రావుపల్లి, కల్వచర్ల, ముస్త్యాల, 23-01-2025 బేగంపేట్,నవాబ్ పేట, ,నాగేపల్లి,లొంక కేసారం,జల్లారం చందనాపూర్, అర్హులైన మరియు అవసరమైన వ్యక్తులందరికి రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజలందరూ ఇటువంటి ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్ తెలిపారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేత

### పెనాల్టీ వల్ల రోడ్డున పడ్డ సింగరేణి కాంటాక్ట్ కార్మికులు

### ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న

(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి-20: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని పర్సనల్ అధికారికి వినతి పత్రం అందించిన ఏ వెంకన్న. పెనాల్టీ క్లాస్ వల్ల ఆర్ జి త్రీ ఓ సి పి టు సి గ్రూప్ మ్యాన్ పవర్ కాంట్రాక్ట్ కార్మికులు రోడ్డున పడ్డారని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే కార్మికుడు పనిచేసిన వేతనం నుండి రోజుకు 720 రూపాయలు రికవరీ అవుతున్నది ఇట్టి డబ్బులు ముందుగా కాంట్రాక్టర్ బిల్లుల నుండి రికవరీ చేయబడుతున్నాయి దీనివల్ల కాంట్రాక్టర్ మరియు కార్మికుడు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతున్నది దీనివల్ల ఆర్జీ త్రీ ఓ సి పి టు సి గ్రూప్ మ్యాన్ పవర్ టెండర్ కాలపరిమితి డిసెంబర్ 4వ తేదీ 2024న ముగిసినది మళ్లీ తిరిగి టెండర్ యాజమాన్యం కాల్ ఫర్ చేస్తే ఎవరు కూడా కాంట్రాక్టర్ టెండర్ వేయుటకు ముందుకు రావడం లేదు దీనివల్ల ఇక్కడ రోజుకు 20 మంది పనిచేస్తున్న




కాంట్రాక్టు కార్మికులు మరియు ఏడుగురు రిలీవర్స్ కార్మికులు మొత్తం 27 మంది కార్మికులు నెల 15 రోజులుగా పని లేక ఇంటి వద్ద ఉండటం జరుగుతున్నది కాబట్టి యాజమాన్యం ఈ యొక్క నాటి క్లాసును రద్దు చేసి టెండర్ పిలవాలని ఈరోజు ఆర్.జి త్రీ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీహరి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి విషయం కొన్ని నెలలుగా సింగరేణి యాజమాన్యం పై అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లినప్పటికీ దీని పరిష్కారానికి కమిటీ వేశామని నోటు పెట్టామని కాలయాపన చేస్తూ పరిష్కరించక కాంట్రాక్టు మధ్యల కార్మికుల మధ్య గొడవలు జరిగే విధంగా యాజమాన్యం తీరు ఉంది కాబట్టి ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఫినాల్టీ సిస్టం రద్దుచేసి తిరిగి ఓసిపి టు సీ గ్రూప్ టెండర్ పిలవాలని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పులిపాక రమేష్, కార్మికులు ఏం ఓదేలు, ఎన్ శ్రీనివాస్, కే మల్లయ్య, ఎన్ సంపత్, టి రవితేజ, కే సది, తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి

### సిపిఐ (ఎం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్

మహబూబాబాద్, (నేటి శుభోదయ) : అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు భారత దేశంలో అనేక వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదు. విద్యకు, ఉపాధికి సైతం దూరంగా, వెనుకబాటుకు గురౌతూనే వున్నాయి. అడుగడుగున పోరాటాలు జ్వలిస్తూనే వున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర వెనుకబడిన సెక్షన్లు రిజర్వేషన్లను పొందడంలోనూ వివక్షకు గురయ్యాయి. వారిమధ్య పోటీ పెరిగిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెనుకబడిన వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రిజర్వేషన్లు అమలైన 10 సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు అంతరిస్తే రిజర్వేషన్ల అమలు అవసరం లేదన్నాడు. కానీ ఈ దేశంలో మనువాద బ్రహ్మనిజం వేళ్లూనుకుని వుండడంతో అంతరాలు అంతరించక పోగా రోజురోజుకు పెరిగి పోతున్నాయి, కుల, మత వివక్షతలు తొలగిపోలేదు. ఆర్థిక అంతరాలు అంతరించిపోలేదు. దీనితో రిజర్వేషన్ల కొనసాగింపు అనివార్యమైంది. వర్గీకరణ పోరాటం కూడా అనివార్యంగా ముందుకొచ్చింది. ఈ వర్గీకరణ ఉద్యమానికి



CPI (M-L) NEW DEMOCRACY
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
Telangana State Committee
CP Bhavan, 2-1-716(B-34), (F-1), Vidyanagar Railway Station Raod, Vidyanagar, Hyderabad - 500044.
State Secretary
Ashok
పత్రికా ప్రకటన
Dt. 20.01.2025
అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి!
సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా తక్షణమే రిజర్వేషన్లను అమలు చేయాలి!!
సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్
విప్లవాభివందనాలతో ...
అశోక్
రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పూర్తిగా బలపరుస్తోంది. సామాజిక న్యాయమే లక్ష్యంగా జరిగిన ప్రతి పోరాటంలో సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ భాగస్వామి అయ్యింది. అనేక నిర్బంధాలకు, అరెస్టులకు సైతం వెనుకడుగు వేయకుండా పోరాడింది. అట్టడుగు వర్గాల మధ్యన ఘర్షణ వాతావరణాన్ని నిర్మూలించేందుకు రిజర్వేషన్లలో వర్గీకరణ జరగాలని ఉద్యమించింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి" (ఎమ్మార్పీఎస్) తేది. 1994 జులై 7న ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మద్దతు తెలిపి, వారితోభుజం భుజం కలిపి పోరాటాలలో భాగస్వామ్యమయ్యాయి. వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలనీ, పార్లమెంటులో ఆమోదించి చట్టం తీసుకురావాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తోంది. నేడు ఈ రిజర్వేషన్ల అమలును అడ్డుకునేందుకు జరుగుతున్న వివిధ ప్రయత్నాలను సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఖండిస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిలో భాగంగా సమానత్వమే ప్రాతిపదికగా ఈ రిజర్వేషన్లను అట్టడుగు ప్రజలందరికీ అమలు అయ్యేంత వరకు సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పోరాడుతుంది. పలు రాష్ట్రాలలో అధికారంలో వున్న బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కూడా తక్షణమే రిజర్వేషన్లలో వర్గీకరణను అమలు చేయాలని, సామాజిక న్యాయాన్ని చేకూర్చాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు.

## షెడ్యుల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, (నేటి శుభోదయ) : ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని,



గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ (నేటి శుభోదయ) : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతీయ పతాకావిష్కరణ పోలీసు గౌరవ వందనం పరేడ్ కార్యక్రమాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు.పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం నిర్వహణ మున్సిపల్ కమిషనర్ కు సూచిస్తూ వేదికను పుష్పాలంకరణ చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్య అతిథులకు ఆహ్వాన పత్రాలు అందించడం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు స్వాగతం పలుకుతూ సభ నిర్వహణను చేపట్టాలని ఆర్డిఓ మహబూబాబాద్ కు తెలిపారు. జిల్లా ప్రగతి పై రూపొందించే కాపీ ఏర్పాట్లను సిపిఓ, డిపిఆర్ఓ చూడాలన్నారు.ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని పలు శాఖ అధికారులకు



సూచించారు. అగ్నిమాపక యంత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు.అదేవిధంగా 108 వాహనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారికి తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, డి.ఎస్పీ తిరుపతి రావు, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ మురళీధర్, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, మైనింగ్ అధికారి వెంకటరమణ, ఆర్.అండ్.బి ఈ.ఈ భీమ్లు, సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి,ఇంచార్జ్ డి.పి.ఆర్.ఓ. వల్లోజు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, ఫైర్ సేఫ్టీ అధికారి నాగేశ్వరరావు, డి.వై. ఎస్.ఓ జ్యోతి, జి.సి.జి.డి.ఓ విజయకుమారి, మహబూబాబాద్ తహశీల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ మదన్ గోపాల్, సి -సెక్షన్ సూపరింటెండెంట్ బాలకిషన్, సీనియర్ అసిస్టెంట్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి



(నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి-20:- రామగుండం-3 ఏరియా, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లతో పాటు, నూతనంగా విధుల్లో చేరిన 18 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జె.యం.ఈ.టి)లకు గత 12 రోజుల పాటు స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రతతో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ మేనేజర్ ఎ.శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు యం.వీరన్న, నాగెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హరగోపాల్ అరెస్టు ఆ ప్రజాస్వామికం

## రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

## ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్



మహబూబాబాద్, (నేటి శుభోదయ) : నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గుట్ట తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరాహారదీక్ష ప్రారంభోత్సవానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ లను అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం నిర్బంధాలు, అణిచివేత లు లేని ప్రజాస్వామ్య పాలన ఏడవ గ్యారెంటీ గా తెలంగాణలో అందిస్తామని చెప్పి డిసెంబర్ 2023 లో అధికారంలోకి వచ్చి, విచ్చలవిడిగా గ్రానైట్ తవ్వకాలు మొదలు పెట్టి, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా పర్యావరణాన్ని, భూగర్భజలాలను, పంట లను నాశనం చేసి కార్పొరేట్ శక్తులకు, వ్యాపార లబ్ది కోసం మైలారం గుట్టను తీవ్ర నిర్బంధాల మధ్య కొనసాగిస్తున్నారు. మైలారం గ్రామ ప్రజలు ఈ గుట్ట వ్యతిరేకిస్తూ నిరసన దీక్షలు మొదలు పెడుతుంటే, పోలీసులు గ్రామ ప్రజలను, పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని, లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) తీవ్రంగా ఖండిస్తున్నది. వెంటనే అరెస్ట్ అయిన పౌర హక్కుల నాయకులతో పాటు, గ్రామస్థులను విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదని ఆంగోత్ చందూలాల్ పేర్కొన్నారు.


# బిఎస్పీ పోరాటానికి స్పందించిన మున్సిపల్ అధికారులు




మహబూబాబాద్, (నేటి శుభోదయ) : బిఎస్పీ పోరాటానికి మున్సిపల్ అధికారులు స్పందించారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. గత 15 రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రక్కన ఉన్న సుమారు గజాల గ్రీన్ ల్యాండ్ బోర్డు మాయం పై బిఎస్పీ అసెంబ్లీ ఆధ్వర్యంలో పోరాటం చేసి ఇదీ గ్రీన్ ల్యాండ్? కబ్జా భూమా? అనే అంశం పై ధర్నా చేయడం జరిగింది. అనంతరం కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చి,టీపీవో, డిఈ లకు పలుమార్లు విన్నవించగా సోమవారం విచారణ జరిపిన అధికారులు పట్టణ ప్రగతి బోర్డు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ స్పందించిన మున్సిపల్ అధికారులకు అభినందనలు తెలిపారు. బోర్డు తో సిమెంట్ కుర్చీలు, ఫెన్సింగ్, సోలార్ లైట్స్, సువాసన వచ్చే చెట్లను ఏర్పాటు చేస్తే కాలేజీ విద్యార్థులకు, వాకర్స్ కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన కోరారు. అంతే కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతీ గ్రీన్ ల్యాండ్లను ఇదే విధంగా తీర్చి దిద్దాలని ఆయన కోరారు. కొంతమంది వ్యాపార వేత్తలు గ్రీన్ ల్యాండ్ ను ఆక్రమించి, ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో సైతం నిర్మాణాలు చేశారని, వాటిపై బిఎస్పీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ రూపొందించి పోరాటానికి నాయకత్వం వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ గుగులోత్ నరేష్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆర్థిక వితరణ





మహబూబాబాద్/కురవి, (నేటి శుభోదయ) : శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి, కందగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో మండలంలోని సుదనపల్లి గ్రామానికి చెందిన కన్నెగంటి వెంకటరమణ పద్మావతి, కుమారుడు వీరవేంకట రాజేష్ లు తల్లిదండ్రులు స్వర్గీయ కన్నెగంటి వీరభద్రయ్య సౌభాగ్యమ్మ, బాబాయ్ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కన్నెగంటి భాద్రీనారాయణ వారి జ్ఞపకార్థంగా సుదనపల్లి ప్రభుత్వ పాఠశాలకు గత సంవత్సరం నుండి జీవిత కాలం వరకు ప్రతి సంవత్సరం రూ. 3601(అక్షరాలా మూడువేల అరువందల ఒక రూపాయలు)ఆర్థిక వితరణ అందజేశారు. ఐతే సోమవారం ఈ సంవత్సరం కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో అందజేసినట్లు దాతులు తెలిపారు.

# సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.... అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

# ప్రభుత్వం అందిస్తున్న

పెద్దపల్లి,చేరాలరవీందర్ నేత, జనవరి -20 (నేటి శుభోదయ): ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు






ప్రయత్నం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఫుడ్ కోర్ట్ ను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి సోమవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్



ఠాకూర్ , జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రామగుండం స్వశక్తి మహిళలు క్యాంటీన్లు , ఇతరత్రా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించు కోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ..... మెప్మా సహకారంతో రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకొని స్వశక్తి మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మొబైల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన 22 వ డివిజన్ క్రషర్ నగర్ కు చెందిన సిరి చందన మహిళా పొదుపు సంఘం ( కల్ప వృక్షం మహిళా సమాఖ్య ) సభ్యురాళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పిలు , సిరి చందన మహిళా పొదుపు సంఘం సభ్యురాళ్ళు లావణ్య , సంధ్యా రాణి , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు సందర్శనకు....

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి,కమిషన్ చైర్మన్ శంకరరావు...



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ)జనవరి 20:- సందర్శనకు పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ఎస్.టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు,సన్దార్శించారు.సోమవారం పోలవరం ప్రాజెక్టు విషయంలో మొదట గుర్తించాల్సింది ప్రాజెక్టు ప్రభావిత గిరిజన కుటుంబాల స్థితిగతుల గురించని ఆయన స్పష్టంచేశారు.పునరావాస - పరిహార వివరాలు,నిర్దిష్టంగా పునరావాస కాలనీల నిర్మాణం, వలన వచ్చిన కుటుంబాల సామాజిక భద్రత,ఆదాయ మార్గాలు,మౌలిక వసతులు, భవిష్యత్ భద్రత. వీటన్నిటి పై సమగ్ర విచారణ చేసి, ప్రభావిత కుటుంబాల వివరణను డాక్యుమెంట్ చేసి, అవసరమైన తగుచర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి రిపోర్ట్ అందించి, ఆ తరువాత పర్యాటకం ఆధారిత ఆదాయ వనరుల పై సందర్శన జరిపితే




ప్రభావితగిరిజన కుటుంబాలు హర్షిస్తారన్నారు.గిరిజన కుటుంబాలకు భూమికిబదులు ఇచ్చేభూమి ఆధారంగా వ్యవసాయార్జన కష్టం.ఆ భూములను వ్యవసాయ అనుకూల భూములుగా మార్చడానికి పెట్టుబడి సహాయం అవసరం. జిల్లా పరిధి దాటి మరో ప్రాంతాలకు వెళుతున్న గిరిజన కుటుంబాలకు అదనపు ఆర్థిక పరిహారం అందించాలని సూచించారు.భూమి యాజమాన్య హక్కు లేకుండా, సాగు అనుభవంలో ఉన్నభూములు సేకరిస్తే, ఆభూములకు పరిహారం అందించాలి.పాత పర్యావరణ చట్టాన్ని సాకుగా చూపుతూ, సామాజిక ప్రభావ అంచనా గణనను విస్మరించిన ప్రభుత్వం, వలస వలన గిరిజనకుటుంబాలు ఎదుర్కనే ఇబ్బందులను ప్రభుత్వంగుర్తించి, పరిష్కరించే విధంగా చూసేందుకు కృషి చేస్తామన్నారు.ఇలాంటి ముఖ్యమైన అనేక అంశాలను పరిశీలించకుండా,సంవత్సరాల తరువాత,ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యాక చట్ట ప్రకారం ఎలాగూ గిరిజన కుటుంబాలు హక్కుగా పొందనున్న ఆదాయ వనరుల సమీక్షకు ఇప్పుడు సందర్శించడంపై ఓ సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పర్యటనలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్/కురవి (నేటి శుభోదయ) : కాంగ్రెస్ పార్టీ కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. సోమవారం శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, తెలంగాణ రాష్ట్ర విప్ రామచంద్రనాయక్, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్, మంత్రి సీతక్క కుటుంబ సభ్యుల పేర్లతో అర్చన చేయించినారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెడద వీరన్న, టెంపుల్ ఈవో సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు యూత్ అధ్యక్షులు డాక్టర్ శరత్, బొక్క నాగరాజు కంచం నాగరాజు, మిర్యాల లక్ష్మయ్య, కనుగంటి వీరన్న, వద్దుల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, బెడద చిన్న కృష్ణమూర్తి, కొండ వీర, అభిమానులు బొక్క నిరంజన్, గజ్జల రాజేష్, కట్కూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మందలించిందని బాలిక ఆత్మహత్య



మహబూబాబాద్/కురవి, (నేటి శుభోదయ) : తల్లి మందలించిందని బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన కాకులబోడు తండాలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాకులబోడు తాండకి చెందిన బానోత్ వెంకన్న కూతురు బానోత్ శ్రావణి(15) ఈనెల 17న తిన్న ప్లేట్ కడగలేదని బాలిక తల్లి సరిత మందలించినందుకు ఆ బాలిక మనస్థాపం తో పురుగుమందు తాగగా అది గమనించిన తల్లి తండ్రులు బాలికను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి, తరువాత మెరుగైన చికిత్స కోసం ధరణి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం 4 గంటలకు మరణించినది. తండ్రి బానోత్ వెంకన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కురవి ఎస్సై సతీష్ చెప్పారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డ్‌లు.. లిస్ట్‌లో మీ పేరు లేదా? అయితే ఈ పని చేయండి



హైదరాబాద్ : కొత్త రేషన్ విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారం చేస్తున్నాయని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపణీ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 'అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తాం. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. ఆహార భద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి...90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 60వేలు మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారు. కొత్త, పాత ప్రక్రియ పూర్తి అయ్యాక 40లక్షల మంది రేషన్ లబ్ధి జరుగుతుందని మా అంచనా. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి ఆరు కిలోల రేషన్ కూడా సన్నబియ్యం ఇవ్వబోతున్నాం. సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.11వేల కోట్ల భారం పడుతుంది. ప్రజా పాలన, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలిస్తున్నాం. లిస్ట్‌లో పేర్లు రాని వాళ్ళు ప్రజావాణి, గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలి. హరీష్ రావు దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. అప్పుడు బీఆర్ఎస్ మోసం చేసింది. ఇప్పుడు మేము చేస్తుంటే అడ్డుకుంటున్నారు. కృష్ణ ట్రిబ్యునల్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. నీళ్ల వారాల్లో కేసీఆర్,హరీష్ రావు లిఖిత పూర్వకంగా సంతకాలు పెట్టారు. పోతిరెడ్డి పాడు, రాయసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కళ్లు మూసుకుని ఉన్నారు. కేసీఆర్ పాలనలో కృష్ణా జలాల నీటి వాటాల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. 298 టీఎంసీలకు సంతకాలు చేసిన డాక్యుమెంట్స్ ఉన్నాయని' ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు.

# హైకోర్టు ఆదేశాలు.. కేటీఆర్ నల్గొండ టూర్ రద్దు



హైదరాబాద్ :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్గొండ టూర్ రద్దయ్యింది. నల్గొండలో బీఆర్ఎస్ చేపట్టబోయే రైతు మహా ధర్నాకు పోలీసుల అనుమతి నిరాకరించారు. క్లాక్ టవర్ సెంటర్‌లో పార్కింగ్, ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో పోలీసులు అనుమతివ్వలేదు. అయితే పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు.. పోలీసుల అనుమతి విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల నేపథ్యంలో బందోబస్తుపై హైకోర్ట్‌లో వాదనలు నడిచాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు ఈ నెల 26 తర్వాత రద్దీ ప్రాంతంలో కాకుండా అనువైన ప్రాంతంలో బీఆర్ఎస్ సభ నిర్వహించుకునేందుకు అభ్యంతరం లేదని తెలిపింది. అనంతరం.. బీఆర్ఎస్ నేతల లంచ్ మోషన్ పిటీషన్‌ను 27కు వాయిదా వేసింది.

కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు

కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నా తలపెట్టిన సంగతి తెలిసిందే. పట్టణ కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద జరుగనున్న ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో దీనికి సంబంధించి జిల్లా నాయకులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. కానీ పోలీసులు.. ధర్నాకు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ నాయకులు అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు పోలీసులు తీసుకున్న నిర్ణయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు నిర్ణయంతో నల్గొండ పర్యటనపై కేటీఆర్ వెనక్కి తగ్గారు.

## అమిత్ షా పై వ్యాఖ్యల కేసు - రాహుల్ గాంధీకి భారీ ఊరట



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కి భారీ ఊరట లభించింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీం కోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై రాహుల్ గాంధీ మాట్లాడుతూ అమిత్ షా ఓ హత్య కేసులో నిందితులని ఆరోపించారు. దీంతో రాహుల్ పై క్రిమినల్ డిఫమేషన్ కేసు నమోదు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝూ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని రాహుల్ చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించడంతో, రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. అనంతరం రాహుల్ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార?ండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝూకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం వారిని ఆదేశించింది.

## ట్రంప్ ప్రమాణ స్వీకారం వేళ భారత స్టాక్ మార్కెట్ లో భారీ కుదుపు



స్టాక్ మార్కెట్లు : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్న వేళ భారత స్టాక్ మార్కెట్లు భారీ కుదుపుకు లోనయ్యాయి. ఒక్కసారిగా పెరిగిన స్టాక్ మార్కెట్లు అంతలోనే అమాంతం పడిపోయాయి. ట్రంప్ చేసిన ప్రకటనల ప్రభావం స్టాక్ మార్కెట్ పై కూడా కనిపిస్తోంది. మదుపర్లు ఆచితూచి జాగ్రత్తగా స్పందిస్తున్నారు. మొదట సెన్సెక్స్ 125 పాయింట్లకి పైగా లాభంతో దూసుకెళ్లింది. కానీ, ఆ తర్వాత మళ్లీ కిందికి పడిపోయింది. ప్రస్తుతం 9.35 గంటలకు సెన్సెక్స్ 30 పాయింట్ల లాభంతో 76,635 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ మొదట్లో లాభంతో 23,250 మార్క్‌ను తాకినప్పటికీ.. కాసేపటికే నష్టాల్లోకి వెళ్లింది. ప్రస్తుతం 15 పాయింట్ల నష్టంతో 23,186 పాయింట్లతో కొనసాగుతోంది. బ్యాంకింగ్ షేర్లు లాభాల బాటలో కొనసాగుతుండటం విశేషం. కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్‌తోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ లాభాల్లో ఉన్నాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా స్టీల్, హిందాల్కో ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ స్వల్ప నష్టాల్లో కొనసాగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారంతో స్టాక్ మార్కెట్ దిశను నిర్ణయించడంలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్ పీఐ) కదలికలు కీలక పాత్ర పోషించనున్నాయి. జనవరి 2025లో ఇప్పటివరకు భారతీయ స్టాక్ మార్కెట్ల నుండి విదేశీ పెట్టుబడిదారులు రూ.44,396 కోట్లను ఉపసంహరించుకున్నారు. ఇది కాకుండా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ వంటి పెద్ద కంపెనీల త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ ట్రెండ్‌లో మార్పును చూడవచ్చు.

## జ్యూరిచ్‌కు చేరుకున్న సీఎం చంద్రబాబు బృందం




దావోస్ : దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనడానికి నిన్న అర్ధరాత్రి న్యూఢిల్లీ నుండి బయలుదేరిన ఏపీ సీఎం చంద్రబాబు బృందం సోమవారం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో యూరప్ టిడిపి ఫోరం సభ్యులు, ఎన్ఆర్ఐలు కలిసి చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. సీఎంతోపాటుగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. నేడు జ్యూరిచ్‌లో పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సమావేశం కానుంది. మరోవైపు దావోస్ సదస్సుకు వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు ఎయిర్‌పోర్టులో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కాసేపు ముచ్చటించుకున్నారు.

## ఢిల్లీలో 11.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత



ఢిల్లీ: సోమవారం ఉదయం ఢిల్లీలో సాధారణం కంటే 3.8 డిగ్రీలు ఎక్కువగా 11.4 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. సాపేక్ష ఆర్ద్రత ఉదయం 8.30 గంటలకు 91%గా నమోదైంది. పగటిపూట ఆకాశం స్పష్టంగా ఉంటుందని ఐఎండి అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంటుందని అంచనా. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) ప్రకారం, ఉదయం 9 గంటలకు ఢిల్లీ గాలి నాణ్యత సూచిక (ఎక్యూఐ) 342 రీడింగ్‌తో నమోదై 'చాలా పేలవమైన' విభాగంలో ఉంది. సున్నా - 50 మధ్య ఎక్యూఐ 'మంచిది', 51-100 'సంతృప్తికరంగా', 101-200 'మోడరేట్', 201-300 'పేలవమైనది', 301-400 'చాలా పేలవమైనది', 401-500 'తీవ్రమైనది'గా పరిగణించబడుతుంది.

## ట్రంప్‌తో ముకేశ్ అంబానీ దంపతులు భేటీ



వాషింగ్టన్ డిసి : అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ఒక రోజు ముందు డోనాల్డ్ ట్రంప్‌తో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ దంపతులు భేటీ అయ్యారు. యుఎస్ క్యాపిటల్‌లో జరిగే ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంబానీ దంపతులు హాజరుకానున్నారని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. ట్రంప్ క్యాబినెట్ మంత్రులు, అధికారులు, ఇతర ప్రముఖ అతిథులతో ఈ జంట కూడా వేదికపై ఉంటారని పేర్కొన్నారు. ముకేశ్ అంబానీ, ఆయన భార్య, రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ నీతా అంబాని ఈ నెల 18నే వాషింగ్టన్ చేరుకున్నారు. ఆదివారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి భారత ప్రభుత్వం తరపున కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరవుతారు.

# నాగోబా జాతరకు వేళాయె

**ఈనెల 28 నుంచి ప్రారంభం**

**ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ వేదికగా..**

**మెస్రం వంశీయుల ఆచార సంప్రదాయాలకు ప్రతీక**

**ఏటా పలు రాష్ట్రాల నుంచి భక్తుల ఆగమనం**

**పుష్యమాస అమావాస్య నుంచి ప్రక్రియ షురూ**

**జాతర ముగిసే వరకు పవిత్రతకు పెద్దపీట**

ఆదిలాబాద్: నాగోబా జాతరను ఈనెల 28 నుంచి ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయం వేదికగా.. ఏటా నిర్వహించే ఈ జాతర ప్రసిద్ధి చెందింది. ఆదివాసీల్లోని మెస్రం వంశీయుల ఆచార సంప్రదాయాలు ఇందులో ప్రతిబింబిస్తాయి.

పుష్యమాస అమావాస్య నుంచి ప్రక్రియ మొదలవుతుంది. ఇప్పటికే ప్రచార రథయాత్ర పూర్తి చేసిన వంశీయులు.. ప్రస్తుతం గంగా జల సేకరణ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో మేడారం తర్వాత నాగోబా జాతరను పెద్దఎత్తున నిర్వహిస్తుంటారు. ప్రభుత్వం ఈ జాతరను అధికారికంగా నిర్వహిస్తోంది. రాష్ట్రం నుంచే కాకుండా పలు రాష్ట్రాల భక్తులు జాతరకు పెద్ద ఎత్తున తరలివస్తారు.

### మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం..

గిరిజనుల్లోని ఆదివాసీ తెగకు చెందిన మెస్రం వంశీయులకు నాగోబా ఆరాధ్య దైవం. ఏటా పుష్య మాసంలో నాగోబా మహాపూజ, జాతర నిర్వహిస్తారు. నెలవంక కనిపించిన మర్నాడు గంగాజల సేకరణ పాదయాత్రను వంశీయులు చేపడతారు. కలశాల్లో సేకరించిన జలంతోనే నాగోబాకు మహాపూజ రోజు అభిషేకం నిర్వహిస్తారు. అంతకుముందు ఆలయానికి సమీపంలోని ఇంద్రాదేవికి పూజలు చేసి అక్కడి మర్రిచెట్టు వద్ద బస చేస్తారు. మూడు రోజుల పాటు అక్కడే ఉండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయానికి చేరుకుని నాగోబాను అభిషేకించడంతో జాతర మొదలవుతుంది. జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలి వస్తారు.

### నూతన ఆలయంలో..

తొలినాళ్లలో మెస్రం వంశీయులు నాగోబా దేవత వెలిసిన పుణ్య స్థలాన్ని (పుట్ట) మాత్రమే పూజించేవారు. తర్వాత కాలంలో 1956లో గడ్డి పొరకలతో చిన్న గుడిసెను నిర్మించి పూజించేవారు. 1995లో సిమెంట్ ఇటుకలతో చిన్న మందిరాన్ని నిర్మించి పూజలు చేశారు. 2000 సంవత్సరంలో ఆధునికతను జోడిస్తూ ప్రభుత్వ సహకారంతో మందిరాన్ని నిర్మించారు. రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ ఆలయాన్ని పూర్తి స్థాయిలో నూతనంగా నిర్మించి 2022 డిసెంబర్‌లో ప్రారంభించారు. ఈ ఆలయం గర్భగుడి ద్వారమే నాగదేవత పడగ. మెస్రం వంశీయుల ఆచారాలు, సంస్కృతి, పద్ధతులు కళ్లకు కట్టేలా ఆలయ మండపంలోని స్తంభాలపై శిల్పాలు చెక్కారు. ఒకప్పటి



గోండ్వానా రాజ్యం చిహ్నాలు కూడా ఇక్కడ కనిపిస్తాయి.

### నిర్మాణ విశిష్టత..

నాగోబా ఆలయ నిర్మాణంలో ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. మెస్రం వంశస్తులు ఎవరిపై ఆధారపడకుండా డబ్బులు జమ చేసి రూ.5 కోట్లతో ఈ దేవస్థానాన్ని నిర్మించారు. 2017 నుంచి ఏటా డబ్బులు పోగుచేసి.. ఈ నిర్మాణాన్ని 2022లో పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ ప్రాంతానికి చెందిన శిల్పి తలారి రమేశ్ అక్కడే రాతిపై శిల్పాలు చెక్కిచ్చారు. వాటిని కేస్లాపూర్‌కు తీసుకొచ్చి ఆలయ నిర్మాణంలో ఉపయోగించారు. కాగా ఆలయం చుట్టూ ప్రాకారం, నాలుగు దిక్కుల్లో రాజగోపురాల నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి అప్పట్లో రూ.6 కోట్లు మంజూరు చేసింది. ఆ నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన ఆలయంలోనే మూడేళ్లుగా జాతర నిర్వహిస్తున్నారు.

### అతి ప్రాచీనమైన గోండి ధర్మం..

అతి ప్రాచీనమైన గోండి ధర్మాన్ని ఆచరించే మెస్రం వంశస్తుల మూల పురుషుడు పడియోర్. 'పాతాళ్ శ్రీ శేకు నాగోబా'వెలిసిన పుణ్య క్షేత్రం కేస్లాపూర్‌లో తరతరాల నుంచి ధర్మ ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను కాపాడుతూ.. ముందు తరాలకు సంస్కృతిని అందించే కేంద్రంగా విరజిల్లుతోంది. కొన్ని వందల సంవత్సరాల నుంచి ఆదివాసీ గోండు తెగలోని మెస్రం వంశీయులకు ప్రత్యేక స్థానం ఉంది. ఏటా పుష్యమాసం ప్రారంభం నుంచి కఠోర దీక్షలు, నియమనిష్టలు పా టిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో పవిత్ర గంగాజలం కోసం తెల్లని వస్త్రాలు ధరించి వరుస క్రమంలో కాలినడకన వందల కిలోమీటర్లు పయనిస్తారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి దగ్గర గోదావరిలోని హ స్తినమడుగు నుంచి కలశంలో గంగాజలం సేక రించి తిరుగు పయనమవుతారు. పుష్యమాసం అమావాస్య రోజు నాగోబా మహాదేవుడి అభిషేకం, మహాపూజ కార్యక్రమం నిర్వహిస్తారు.

### గిరిజన దర్బార్‌కు ప్రాధాన్యం

నాగోబా జాతరలో గిరిజన దర్బార్‌కు ప్రాధాన్యం ఉంది. 1940లో గిరిజన పోరాట యోధుడు కుమురంభీం వీరమరణం తర్వాత.. అప్పటి నిజాం సర్కార్ గిరిజనుల్లో అసంతృప్తి, తిరుగుబాటుకు కారణాలపై పరిశోధన కోసం మానవ పరిణామ శాస్త్రవేత్త, లండన్‌కు చెందిన హైమన్‌డార్ఫ్‌ను నియమించారు. ఆయన అప్పట్లో తన సతీమణి బెట్టి ఎలిజబిత్‌తో ఇక్కడికి వచ్చి జైనూర్ మండలం మార్లవాయిలో స్థిరపడ్డారు. ఆయన ఆదివాసీ జీవితాలను పరిశోధించడమే కాకుండా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. గిరిజన ప్రజల కోసం వివిధ విద్య, ఇతర పథకాల అమలుకు కృషి చేశారు. అన్ని దేశీయ సంస్కృతులు, భాషలను సంరక్షించడం కోసం ప్రభుత్వాలకు సూచనలు చేశారు. గిరిజనులు అత్యధికంగా కేస్లాపూర్‌లో కలుస్తారని, 1942 కాలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో అక్కడ గిరిజన దర్బార్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ దర్బార్‌లో గిరిజనులు తమ సమస్యలను ప్రస్తావిస్తారు. అప్పట్లో నిజాం సర్కార్ వరకు ఇవి చేరేవి. దీంతో గిరిజన దర్బార్‌కు అధిక ప్రాధాన్యం ఏర్పడింది. దేశం కాని దేశం వచ్చి ఇక్కడి గిరిజనుల కోసం విశేషంగా కృషి చేసిన దివంగత హైమన్‌డార్ఫ్, ఆయన సతీమణి బెట్టి ఎలిజబిత్ దంపతుల విగ్రహాలను మార్లవాయి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఏటా ఆ దంపతుల వర్ధంతిని గిరిజనులు నిర్వహిస్తున్నారు.

### భవిష్యత్తు తరాలకు తెలియజేస్తాం

నాగోబా ప్రాశస్త్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేస్తాం. పవిత్రమైన ఈ జాతర నిర్వహణలో మెస్రం వంశీయులం పాల్గొంటాం. మూడేళ్ల క్రితం నూతన ఆలయాన్ని ప్రారంభించాం. వంశీయులమంతా డబ్బులు జమ చేసుకుని సొంతంగా ఈ ఆలయాన్ని నిర్మించుకున్నాం.

# నిన్నటి ఇంద్రపురి.. నేటి ఇంద్రపాలనగరి

**ఆంధ్రుల ఔన్నత్యాన్ని చాటిన ప్రాచీన మహానగరాలలో ఇంద్రపురి**


**విష్ణుకుండినుల రాజధానిగా పాలన**

**శిథిలావస్థలో అపురూప కట్టడాలు**

రామన్నపేట: ఆంధ్రుల ఔన్నత్యాన్ని చాటిన ప్రాచీన మహానగరాలలో ఇంద్రపురి ఒకటి. విష్ణుకుండినులు ఇంద్రపురిని రాజధానిగా చేసుకొని పరిపాలన సాగించారు. నాడు ఇంద్రపురిగా వెలుగొందిన నగరాన్ని.. నేడు ఇంద్రపాలనగరంగా పిలుస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి ఏడు కిలోమీటర్ల దూరంలో చిట్యాల-భువనగిరి రోడ్డును ఆనుకొని ఇంద్రపాలనగరం (తుమ్మలగూడెం) ఉంది. ఇంద్రపాలనగర పరిసరాల్లో బయటపడిన తామ్ర శాసనం, శిలాశాసనం ద్వారా గ్రామచరిత్ర వెలుగులోకి వచ్చింది.

### ఇంద్రపాలనగరం రాజధానిగా..

ఆంధ్రదేశ చరిత్రలో గొప్ప పరిపాలకులుగా పేరొందిన రాజవంశీయుల్లో విష్ణుకుండినులు ఒకరు. శాలంకాయనుల వంశీయుల అనంతరం విష్ణుకుండినుల రాజ్యస్థాపకుడైన మహారాజేంద్రవర్మ (ఇంద్రవర్మ) ఇంద్రపాలనగరాన్ని రాజధానిగా చేసుకొని పాలన ప్రారంభించాడు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పాలనను ప్రారంభించి కృష్ణా, గోదావరి మధ్య ప్రాంతాలను ఆక్రమించారు. 5, 6 శతాబ్దాల్లో విష్ణుకుండినులు.. ప్రజారంజకంగా పరిపాలించారు. ఆ రోజుల్లో తమ రాజ్యానికి దక్షిణ, పశ్చిమోత్తరాల్లో శక్తివంతులైన వాకాటక వంశీయుల రాజకుమార్తెను విష్ణుకుండినుల రాజు మాధవవర్మ వివాహమాడి.. వారితో సత్సంబంధాలను కొనసాగించినట్లు చరిత్ర చెబుతోంది. తామ్ర శాసనాల ద్వారా.. విష్ణుకుండినులకు దక్షిణాపథపతి, త్రికూట మలయాధిన వంటి బిరుదులు ఉన్నాయని తెలుస్తోంది. మూసీ నదిని ఆనుకొని సువిశాలమైన ఇంద్రపాలగుట్ట ఉంది. గుట్టపై గిరిదుర్గంపై విష్ణుకుండినుల కాలంలో కట్టిన కోట ఉంది. కోటకు 12 బురుజులు ఉన్నాయి. కోటకు దగ్గరలోని కోనేరును ఏనుగుల బావి అంటారు. అక్కడగల పెద్దపెద్ద మట్టి ఇటుకలు, రాళ్లు, పునాదులు, పెద్దగోడలు,



శిథిలమైన గదుల బట్టీ.. రాజభవనాలు ఉన్నట్లు తెలుస్తోంది. పన్నెండు స్తంభాల మంటపం ఉంది. గుట్టపైన ఎల్లమ్మగుడి, పరశురాముడి పాదాలు ఉన్నాయి.

### సహజసిద్ధమైన శివాలయం

గుట్టపైన సహజసిద్ధమైన శివాలయం ఉంది. ఒకరాతి గుండుపై మరో రాతిగుండు నిలిచి ప్రకృతి సిద్ధమైన దేవాలయంగా రూపు దిద్దుకుంది. రెండు అడుగుల శివలింగాన్ని నల్లరాతితో మలిచారు. శివాలయ పరిసరాల్లోని శిలాశాసనాలు శిథిలమయ్యాయి. గుట్ట నుంచి మూసీనదిలోకి దిగేదారిలో పరుపు బండపై శివలింగాలను చెక్కారు.

### శిథిలమైన పంచలింగేశ్వరాలయం

ఇంద్రపాలనగరం చెరువుకు సమీపంలో రాతితో నిర్మించిన పంచలింగేశ్వరాలయం ఉంది. గోపురం మాత్రం ఇటుక, సున్నంతో నిర్మితమైంది. ఇందులో 5 ఆలయాలు, 40 స్తంభాలున్న గర్భగుడి ఉంది. ఆలయానికి ఎదురుగా రెండంతస్తుల మండపం ఉంది. ఆలయం పూర్తిగా శిథిలమైంది. ఆలయం పూర్వీకుల శిల్పకళానైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది.

### ప్రజల కల్పతరువు పెద్దచెరువు

ఇంద్రపాలనగరంలో సుమారు 1,200 ఎకరాల విస్తీర్ణంలో సువిశాలమైన చెరువు ఉంది. దీనిని పెద్దచెరువు అని పిలుస్తారు. మూసీనదిపై నెమలి కాలువ వద్ద నిర్మించిన కత్వనుంచి ఆసిఫ్‌నహర్ కాలువ ద్వారా చెరువులోకి నీరు వస్తుంది. పెద్దచెరువు తూముల నుంచి ఆసిఫ్‌నహర్ కాలువ దిగువకు నీటిని వదులుతారు. చెరువు ద్వారా సుమారు 800 ఎకరాల పొలాలకు నేరుగా సాగునీరు అందుతుంది. ఎగువన గల వేలాది ఎకరాలు చెరువు నీటితోనే సాగవుతున్నాయి. 500కు పైగా మత్స్య కార్మికుల కుటుంబాలు చేపల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నాయి. ఇది చిట్యాల-భువనగిరి రోడ్డును ఆనుకొని ఉంటుంది. చెరువుకట్ట సుమారు 2 కిలోమీటర్ల పొడవు ఉంటుంది.

### ప్రజల ఇలవేల్పు ఇంద్రపాల ముత్యాలమ్మ

గ్రామప్రజల ఇలవేల్పు ఇంద్రపాల ముత్యాలమ్మతల్లి. పంచలింగేశ్వర ఆలయ సమీపంలో ముత్యాల మ్మ తల్లి దేవాలయం ఉంది. ఆలయానికి నిత్యం భ క్తులు వచ్చి పూజలు చేస్తుంటారు. బోనాలు సమర్పిస్తుంటారు. ఇతర ప్రాంతాల్లో నివసించే వారు ఏ టా ఒకసారైనా దర్శనానికి వస్తుంటారు. గ్రామప్రజ లు అమ్మవారిని తమ ఇలవేల్పుగా భావిస్తుంటారు.

### పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

ఇంద్రపాలనగరం చారిత్రక నేపథ్యం కలిగిన గ్రామం. విష్ణుకుండినుల కాలంనాటి కట్టడాలు, శాసనాలు దేవాలయాలు జీర్ణోద్ధరణ దశకు చేరుకున్నాయి. చారిత్రక సంపదను కాపాడే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి. ప్రధాన రహదారిని ఆనుకున్నందున సందర్శకులు అధికంగా వస్తే.. ఇంద్రపాల నగరానికి పూర్వవైభవం వస్తుంది.

# హరిణి.. హరివిల్లులా!

**నల్లమలలో అరుదైన జింకల సంచారం**

**ఏడురకాల జింకలతో అలరారుతున్న జీవవైవిధ్యం**

**పెద్ద పులి మెనూలో ఇవి ప్రధానం**

తూర్పు కనుమల్లో భాగమైన నల్లమల అడవులంటేనే జీవవైవిధ్యానికి పెట్టింది పేరు. ఏనుగు, సింహం తప్ప తక్కిన జంతువులన్నింటికీ ఈ అడవి ఆవాసప్రాంతంగా నిలిచింది. 17 రకాల కార్నివోర్స్ (మాంసాహార జంతువులు), 8 రకాల హెర్బివోర్స్ (శాకాహార జంతువులు)తో పాటు పలు రకాల పక్షులు, సరీసృపాలు, చేపలు, ఉభయచర జీవులు, కీటకాలు తదితర జంతుజాలం ఈ అడవిలో సహజీవనం చేస్తూ బయోడైవర్సిటీకి ప్రతిరూపంగా నిలుస్తున్నాయి. 8 రకాల హెర్బివోర్స్‌లో ఏడు రకాలు జింకలే ఉండటం విశేషం. వీటిల్లో 300 కేజీల బరువు తూగే కణితి (సాంబర్), నీల్‌గాయ్ వంటి భారీ జింకలతో పాటు కుందేలు కంటే కాస్త చిన్నదిగా కనిపించే మౌస్‌డీర్ సెతం ఉన్నాయి. కర్నూలు జిల్లాలోని నాగార్జున సాగర్-శ్రీశైలం అభయారణ్యం పరిధిలోని ఆత్మకూరు అటవీ డివిజన్‌లో ఇవి అధిక సంఖ్యలో సంచరిస్తున్నాయి.


- ఆత్మకూరు రూరల్

ప్రమాదం అంచున..

కొండ గొర్రె కంటే కాస్త భారీగా, కణుతుల కంటే కాస్త చిన్నగా ఉండే మరో ఆంటిలోప్.. బుర్రజింక. చింకారా అనికూడా పిలిచే ఈ జింక తలపై రెండు కొమ్ములు కృష్ణజింకను పోలి పురి తిరిగి ఉంటాయి. కానీ వాటి అంత పొడవు పెరగవు. నల్లమలలో వీటి సంఖ్య బాగా తగ్గిపోయింది. అరుదుగా మాత్రమే ఇవి కనిపిస్తున్నాయి. రైతులు వ్యవసాయ ఉపకరణాలలో చింకారా కొమ్ములను అందంగా వినియోగిస్తుంటారు. చర్నాకోల పిడిగా, మోకులు, పగ్గాలు తయారు చేసేందుకు ఉపయోగపడే పరికరంగా కూడా వీటి కొమ్ములను రైతులు సేకరించే వారు.

సాంబర్ డీర్..

జింకలలో అతి పెద్దది కణితి(సాంబర్ డీర్). దట్టమైన అటవీ ప్రాంతంలోని పర్వత ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా జీవిస్తుంటాయి. ఇవి పెద్ద పంగల కొమ్ములు కలిగి ఉంటాయి (మగవాటికి మాత్రమే కొమ్ములుంటాయి). ఈ కొమ్ములను అవి నిర్ణీత సమయంలో విసర్జిస్తుంటాయి. కొన్ని సార్లు ఆడ కణితి కోసం జరిగే పోరాటంలో అవి ఊడి పోతుంటాయి. నల్లమలలో ప్రధాన రక్షిత వన్యప్రాణి అయిన పెద్దపులికి ఆహార జంతువులుగా జింకలు పర్యావరణ సమతుల్యానికి తమవంతు కృషి చేస్తున్నాయి. జింకలతో పాటు అడవి పంది, ముల్ల పంది, కుందేలు వంటి జంతువులు కూడా పులి ఆహార మెనూలో ఉన్నాయి. కణుతులు ఎక్కువగా ఉండే ప్రాంతాన్ని పెద్ద



పులులకు చక్కటి ఆవాసంగా గుర్తిస్తారు.

నేనూ జింకనే..

జింకకాని జింక ఈ మౌస్ డీర్. నిజానికి ఇది జింకజాతి వన్యప్రాణి కాదు. కాని రూపం బట్టి దీన్ని మూషిక జింకగా చెబుతారు. ఇది పంది జాతికి చెందిన ప్రాణి. వెనక కాళ్లు కాస్త బలహీనంగా కనిపించే ఈ జింక పూర్తిగా దట్టమైన వర్షారణ్యాలను పోలిన అడవుల్లో కనిపిస్తుంది. పెద్ద కుందేలు పరిమాణంలో ఉండే మూషిక జింక నల్లమలలోని గుండ్లబ్రహ్మేశ్వరం, రుద్రకోడు, పెచ్చెర్వు వంటి దట్టమైన పర్వతప్రాంత అడవుల్లో కనిపిస్తుంది. ఇది సాధారణంగా రాత్రుళ్లు మాత్రమే తిరుగాడుతుంది. చెట్టు తొర్రల్లో నివాసముంటుంది. నల్లమలలో ఇది అంతరించి పోయింది అనుకున్న సమయంలో తిరిగి కనిపిస్తుండటం శుభపరిణామం.

కొమ్ములతోకుమ్మేస్తూ..

తలపై రెండు, పనపై మరో రెండు చిన్న కొమ్ములు కలిగి ఉండడమే కొండ గొర్రె ప్రత్యేకత. ఈ కారణంగానే కొండగొర్రెను చౌసింగా అని కూడా పిలుస్తారు. నల్లమలలోని కొండ తిప్పలపై నివసించే ఈ వన్యప్రాణి ఉనికి దట్టమైన పచ్చటి అడవికి గుర్తుగా చెప్పుకోవచ్చు. కొండగొర్రె తనను తాను మాంసాహార జంతువుల నుంచి రక్షించుకునేందుకు కొండకొమ్ముల ఏటవాలును వీలుగా ఉపయోగించుకుంటుంది. కొండగొర్రె మాంసం రుచిగా ఉంటుందన్న కారణంగా ఇవి ఎక్కువగా వేటగాళ్ల చేతిలో బలి అవుతుంటాయి.

అడవికే అందం..

పొడ దుప్పి (స్పాటెడ్ డీర్).. దీనిని చుక్కల దుప్పి అని కూడా అంటారు. జింకలలో అత్యంత అందమైనది. బంగారు వర్ణం చర్మంపై తెల్లటి మచ్చలతో అత్యంత లావణ్యంగా కనిపిస్తుంది. వీటిలో కూడా మగ వాటికి పంగలతో కూడిన కొమ్ములు ఉంటాయి. దుప్పులు కూడా తమ కొమ్ములను వదులుతుంటాయి. మగ దుప్పి అరిచే శబ్దాన్ని బట్టి వర్లుపోతు అనికూడా పిలుస్తారు. ఇవి అడవుల్లో అన్ని ప్రదేశాల్లో సంచరిస్తుంటాయి. పులి ఆహారంలో ఇది కూడా ఉంది.

మనిమేగం.. ప్రత్యేకం

నల్లమలలో ప్రధానంగా కనిపించే మరో ఆంటిలోప్ మనిమేగం (నీల్‌గాయ్). ఇది కూడా భారీ శరీరాన్ని కలిగి ఉంటుంది. కొంతమేర గుర్రాన్ని పోలి ఉండే మగ మనిమేగాలు వయస్సుకు వచ్చాక నల్లటి పైకప్పుతో కనిపిస్తాయి. అందుకే వీటిని నల్లపోతు అనికూడా అంటారు. కృష్ణజింకలు, మనిమేగాలు ఎక్కువగా సంచరిస్తున్నాయంటే అది అటవీ క్షీణతకు సంకేతంగా భావిస్తారు. ఎందుకంటే ఈ రెండు జింకలు పెద్దపెద్ద గడ్డి మైదానాల్లో మాత్రమే మనగలుగుతాయి.

జంగిల్ మే సవాల్.

గడ్డి మైదానాల్లో గుంపులుగా జీవించే జింకల్లో కృష్ణజింక (బ్లాక్ బక్) ప్రధానమైనది. మగ జింకలకు పొడవాటి కొమ్ములు ఉంటాయి. పురి తిరిగినట్లుండే ఈ కొమ్ములపైన ఉన్న పురులను బట్టి వాటి వయస్సును నిర్ధారిస్తారు. ఇవి బాగా వయస్సుకు వచ్చాక వాటి చర్మం నల్లటి కప్పును కలిగి అందంగా తయారవుతుంది. ఇలా బలంగా నల్లటి కప్పుతో కనిపించే కృష్ణజింక.. జింకల గుంపుకు నాయకత్వం వహిస్తుంది. అత్యంత వేగంగా పరిగెత్తే వీటిని వేటాడే మాంసాహార జంతువు నల్లమలలో లేదు అంటే అతిశయోక్తి కాదు. గంటకు 100 కి.మీ పైగా వేగంతో పరిగెత్తే చీతాలు దేశంలో కనుమరుగు కావడంతో వీటికి పోటీపడి పరిగెత్తే జంతువులు లేకుండా అయ్యాయి. తోడేళ్లు, హైనాలు మాటువేసి వీటిని చంపుతుంటాయి. కృష్ణ జింక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక జంతువుగా ఉంది.

జీవవైవిధ్యంలో జింకలు కీలకం

నల్లమలలో ముఖ్య రక్షిత వన్యప్రాణి పెద్దపులి, ఆతరువాతి స్థానాల్లో ఉన్న చిరుత వంటి మాంసాహార జంతువులకు ఆహార సమృద్ధి కలిగిస్తూ మొత్తం పర్యావరణ సంరక్షణలో జింకలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. పెద్దపులికి నల్లమల ఆవాసంగా మారడంలో ఈ జింకలు కూడా ప్రధాన కారణం. నల్లమలలో జీవ వైవిధ్యంలో ఇవి కీలకంగా ఉన్నాయి.

## కేంద్రం భూములిస్తే శానిటేషన్ వర్కర్లకు ఇళ్లు కట్టిస్తాం

### ప్రధానికి కేజ్రీవాల్ లేఖ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే, ఢిల్లీ ప్రభుత్వం శానిటేషన్ వర్కర్లకు ఇళ్లు కట్టించి ఇస్తుందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం లేఖ రాశారు. ఢిల్లీలోని పారిశుధ్య కార్మికులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు సబ్సిడీపై భూమి కేటాయించాలని ఆ లేఖలో కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'పారిశుధ్య కార్మికులు మురికివాడల్లో నివసిస్తుండటం చూశాను. దీనిపై ప్రధానికి లేఖ రాశాను. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఒక స్కీమ్ ప్రవేశపెట్టాలని కోరారు. ఆ పథకం కింద సబ్సిడీతో భూములను కేంద్రం కేటాయిస్తే అప్పుడు ఢిల్లీ ప్రభుత్వం వారికి ఇళ్లు కట్టించి ఇస్తుంది' అని తెలిపారు. తొలుత ఎన్‌డిఎంసి, ఎంసిడి పారిశుధ్య కార్మికులకు కేంద్రం భూమి కేటాయిస్తే, వారి వేతనాల నుంచి ఇన్‌స్టాల్‌మెంట్లుగా ఆ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పామని పేర్కొన్నారు. ఇది పేద ప్రజలకు ఉద్దేశించిన పథకం అయినందున ప్రధాని అంగీకరిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని అమలు చేయవచ్చునని చెప్పారు.

## ట్యాక్స్ టెర్రరిజానికి అంతం పలకండి

### బడ్జెట్‌కు ముందు కేంద్రానికి కాంగ్రెస్ విజ్ఞప్తి



న్యూఢిల్లీ : ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డంకిగా ఉన్న 'రైడ్ రాజ్, ట్యాక్స్ టెర్రరిజానికి' అంతం పలకాలని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. త్వరలో కేంద్రబడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేష్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశీయ తయారీ రంగంలో ఉద్యోగాలను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని, వేతనాలు, కొనుగోలు శక్తిని పెంచడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇలాంటి చర్యలు దేశీయ వ్యాపార రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని చెప్పారు. 'జిఎస్‌టి, ఆదాయపు పన్ను రెండింటినీ కవర్ చేసే బైజాంటైన్, శిక్షాత్మక, ఏకపక్ష పన్ను విధానం ట్యాక్స్ టెర్రరిజానికి సమానం. ఇది దేశపు శ్రేయస్సుకు గొప్ప ముప్పు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డంకి' అని జైరాం రమేష్ విమర్శించారు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో జిడిపిలో 30 శాతం వరకూ ఉన్న ప్రైవేట్ దేశీయ పెట్టుబడులు పదేళ్లలో 20 శాతానికి దిగజారిపోయాయని అన్నారు. పెట్టుబడులు క్షీణించడంతో వలసలు భారీగా పెరుగుతున్నాయని, గత దశాబ్ద కాలంలో 17.5 లక్షల మంది భారతీయులు ఇతర దేశాల పౌరసత్వాన్ని స్వీకరించారని తెలిపారు. 2022 నుంచి 2025 మధ్యకాలంలో దాదాపు 21,300 మంది మిలియనీర్లు దేశం విడిచిపోయినట్లు ఒక అంచనా అని జైరాం రమేష్ వెల్లడించారు. ఇలాంటి పరిస్థితికి మూడు ముఖ్య కారణాలు అని రమేష్ తెలిపారు. ఇందులో మొదటిది సంక్లిష్టమైన జిఎస్‌టి అని, ప్రస్తుతం జిఎస్‌టిలో సెస్‌లతోసహా వంద వరకూ వివిధ ట్యాక్స్ రేట్లు ఉన్నాయని చెప్పారు. ఇలాంటి గందరగోళపు రేట్లతో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.01 లక్షల కోట్ల జిఎస్‌టికి దారితీసిందని, ఇది అంతకుముందు ఏడాది కంటే దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. 2023-24లో రికార్డు స్థాయికి (85 బిలియన్ డాలర్లకు) వాణిజ్య లోటు చేరడం రెండో కారణమని, స్తబ్దుగా ఉన్న వేతనాలు మూడో కారణమని తెలిపారు. ఇలాంటి తిరోగమన విధానాలు భారత్‌పై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని విమర్శించారు.

## బాబా రామ్‌దేవ్‌పై అరెస్ట్ వారెంట్



తిరువనంతపురం : పతంజలి ఆయుర్వేద్ ప్రజలను తప్పుదోవపట్టించే ప్రకటనలు ఇస్తోందని దాఖలైన ఫిర్యాదుపై కేరళలోని పాలక్కడ్ జిల్లా కోర్టు బాబా రామ్‌దేవ్, ఆయన సన్నిహితుడు ఆచార్య బాలకృష్ణలపై బెయిలబుల్ వారంట్లు జారీ చేసింది. కేరళకు చెందిన ఓ వైద్యుడు మూడేళ్ల క్రితమే ఈ అంశంపై కేంద్రానికి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేరళలో పది కేసులు, ఉత్తరాఖండ్‌లో ఒక కేసు నమోదయ్యాయి. కన్నూర్‌కు చెందిన ఆప్తమాలజిస్ట్ కెవి బాబు దాఖలు చేసిన పలు ఫిర్యాదులను పురస్కరించుకొని కేరళ ఔషధ నియంత్రణ విభాగం రాష్ట్రంలోని తన కార్యాలయాలన్నింటికీ ఆదేశాలు జారీ చేసింది. 1954 డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ (అభ్యంతరకర ప్రకటనలు) చట్టాన్ని ఉల్లంఘించినందుకు పతంజలిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. కొన్ని పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు బిపి, సుగర్ వ్యాధులను నయం చేస్తాయని, ఇతర ఆరోగ్య సమస్యలను కూడా తీరుస్తాయని వ్యాపార ప్రకటనలు ఇచ్చారు. ఇలాంటి ప్రకటనలు జారీ చేయడాన్ని డిఎంఆర్ చట్టం నిషేధిస్తోంది.

## అమెరికాలో మరోసారి కాల్పులు - తెలంగాణ యువకుడు మృతి



తెలంగాణ : అమెరికాలో మరోసారి జరిగిన కాల్పుల్లో తెలంగాణ యువకుడు మృతి చెందాడు. నెల రోజుల క్రితం తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి దుండగుల కాల్పుల్లో మృతి చెందాడు. ఈ వార్త మరవక ముందే మరో హైదరాబాద్ యువకుడు కాల్పుల్లో మరణించాడు. హైదరాబాద్ చైతన్యపురి పరిధిలోని ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ రోడ్ నంబర్ 2 లో నివసిస్తున్న కొయ్యడ చంద్రమౌళి కుమారుడు రవి తేజ 2022లో మార్చిలో అమెరికాకు వెళ్లాడు. అక్కడ అతను మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగిన దుండగుల కాల్పుల్లో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో హైదరాబాద్‌లోని అతని ఇంటి వద్ద విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# మధ్యతరగతిపైనే పన్నుల భారం




ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం గత రెండుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మధ్యతరగతికి ప్రయోజనం కలిగించేవి ఏవీ లేవు. కేవలం స్థూల ఆర్థిక వర్గాలకే ఆ బడ్జెట్ ప్రయోజనం కల్పించింది. మధ్యతరగతి అంటే ప్రధానంగా వేతన జీవులు, పెన్షనర్లతో కూడుకున్నది. వీరంతా రానున్న బడ్జెట్‌లో తమకు ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తారన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. వినియోగం, డిమాండ్, బ్యాంకుల్లో సేవింగ్స్, చిన్నపొదుపు పథకాలు, క్యాపిటల్ మార్కెట్, ఆదాయం పన్ను కచ్చితంగా చెల్లించడం తదితర విధానాలు ద్వారా మధ్యతరగతి దేశ ఆర్థికానికి సహకరిస్తున్నారన్నది గమనించదగిన వాస్తవం. అందువల్ల కేంద్ర ఆర్థిక మంత్రి నుంచి కొన్ని ప్రయోజనాలను ఆశించడానికి వీరు అర్హులవుతారు. ముఖ్యంగా ఆర్థిక అంశాల్లో వీరికి ప్రయోజనాలు కల్పిస్తే ఎప్పటిలాగే ఆర్థికంగా తోడ్పడగలుగుతారని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే మధ్యతరగతి పైనే పన్నుల భారం అధికంగా పడుతుండటం జీర్ణించుకోలేని సమస్య. దీనికి కారణం వీరి వినియోగం డిమాండ్. వీరు కొనుగోలు చేసిన వస్తువులపై విధించే జిఎస్‌టి వీరి కొనుగోలు శక్తిని తగ్గించేస్తోంది. అధిక ఖర్చులతో మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. అందువల్ల రానున్న 2025 బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు ప్రభుత్వం కల్పిస్తుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. వ్యవస్థీకృత రంగంలోనూ ఆదాయాలు వేర్వేరుగా ఉండడంతో దేశంలోని 10.4 కోట్ల పన్ను చెల్లింపుదారులకు స్థిరమైన ఆదాయం అవసరం చాలా ఉందని ఇటీవల చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ అధ్యయనంలో తేలింది. ఇటీవల కొన్నిసంవత్సరాలుగా మధ్యతరగతి వర్గాలు కార్పొరేట్ల కన్నా చాలావరకు పన్ను భారాన్ని మోస్తున్నారు. 2023 నుంచి కార్పొరేట్ల నుంచి వచ్చే పన్ను వసూలు కన్నా వ్యక్తిగత ఆదాయ పన్ను వసూలు అత్యధికంగా ఉంటోంది. 2024లో కార్పొరేట్ల పన్ను వసూలు కన్నా వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు 15% అధికంగా కనిపించింది. దీనివల్ల ప్రత్యక్ష పన్ను వసూలు ఆదాయంలో 54% అంటే మొత్తం రూ.19.6 లక్షల కోట్లలో 10.45 లక్షల కోట్ల వరకు వ్యక్తిగత పన్ను ఆదాయ వసూలే చోటుచేసుకుంది. 2024లో వ్యక్తిగత ఆదాయ పన్ను వసూలు 25% వరకు పెరగ్గా, కార్పొరేట్ ఆదాయ వసూలు 10.4 శాతం వరకే పెరుగుదల చూపించింది. అంటే ఆ మేరకు రూ. 9.1 లక్ష కోట్లు వరకు పెరుగుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో ఈ తేడా మరీ ఎక్కువైంది. కార్పొరేట్ పన్ను వసూలు 2.3 శాతం, వ్యక్తిగత ఆదాయ పన్ను వసూలు 25% వృద్ధి కనిపించడం గమనార్హం. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ఇటీవల విడుదల చేసిన డేటా ప్రకారం ఎవరైతే వార్షికాదాయం రూ. 5.5 లక్షల నుంచి రూ. 9.5 లక్షల కేటగిరిలో పొందగలుగుతున్నారో వారిపై పన్నుభారం అత్యధికంగా ఉంటోంది. ఆ కేటగిరి దాటి ఆదాయం ఉన్న వారికి పన్నుభారం తక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో మధ్యతరగతికి పన్నుభారం నుంచి వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఏర్పడుతోందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. అప్రకటిత ఆదాయం ఉన్న వారికి రూ. కోటి వరకు పన్ను చెల్లింపు వెసులుబాటు కల్పించడం, వారి నుంచే పన్ను చెల్లింపు తక్కువగా ఉండటం విమర్శలకు దారి తీస్తోంది. దీనివల్ల తక్కువ స్థాయి ఆదాయ వర్గాల నుంచే 2015 2024 మధ్యకాలంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య రెట్టింపు అయిందని తెలుస్తోంది. ప్రస్తుతం రూ. 3 లక్షల వరకు ఉన్న ఆదాయ స్లాబ్‌ను రూ. 5 లక్షల వరకు జీరో రేటు ఇన్‌కమ్ స్లాబ్‌గా సవరించాలని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులపై భారాన్ని తగ్గించడానికి తగిన సంస్కరణలు అవసరమన్న ప్రతిపాదనలు తెరపైకి వస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణపై బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ విధానాలు మధ్యతరగతి పన్ను చెల్లింపుదారుల్లో తీవ్ర అసంతృప్తికి ఆజ్యం పోస్తున్నాయి. గత నెల (డిసెంబర్ 2024)లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరిగింది. వివిధ రకాల పాప్‌కార్న్‌లపై వేర్వేరు జిఎస్‌టి రేట్లను విధించడం హాస్యాస్పదం అనిపించడమే కాక వినియోగదారుల్లో ఆగ్రహం కూడా వ్యక్తమైంది. అలాగే వాహనాల రీసేల్‌పై పన్నులు విధిస్తూ తీసుకున్న నిర్ణయాలపై దుమారం చెలరేగింది. ఇది ఈ ప్రభుత్వ'పన్ను తీవ్రవాదం' అని, ఈ పన్నుల వ్యవస్థ దోపిడీయే తప్ప మరింకేమీ కాదని వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి పెద్ద ఉదాహరణ ఆరోగ్యబీమాపై పూర్తిగా 18% జిఎస్‌టి విధించడం. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య, జీవిత బీమా నుంచి కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి ద్వారా రూ. 16,398 వసూలు చేయగలిగింది. ఇంతచేసినా భారత దేశంలో 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో 5.4 శాతానికి జిఎస్‌టి పడిపోయింది. ద్రవ్యోల్బణం మధ్యతరగతి ఆదాయాలను దెబ్బతీస్తోంది. రోజువారీ ఖర్చులను బాగా పెంచేసింది. 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠ స్థాయి 6.2 శాతానికి చేరుకుంది. ఆహార ధరలు 10.9% పెరిగాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఆరోగ్య భద్రత, విద్య ఖర్చులు భరించ్గాలంటే పన్నుల వ్యవస్థలో ప్రామాణిక తగ్గింపు పెంచాలని ఉద్యోగులు, పెన్షన్‌దారులు కోరుతున్నారు. మధ్య తరగతి వర్గాలకు పన్ను ఎంత సడలిస్తే అంత ఆర్థికంగా పెద్ద ఆసరా కలుగుతుంది. పన్నుల వ్యవస్థను క్రమబద్ధీకరించడం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సౌలభ్యం లభిస్తుందని ఆశిస్తున్నారు.

# ఇకనైనా స్వేచ్ఛావాయువులు వీచాలి!




ఇజ్రాయెల్- హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో ఈ ఒప్పందం సాకారం కానున్నదనే నమ్మకం అందరిలోనూ కలుగుతోంది. వారం రోజుల క్రితం ఒప్పందం కుదిరిందనే వార్తలు వెలువడినా, కాలికి వేస్తే వేలికి, వేలికి వేస్తే కాలికి అన్న చందంలో మడత పేచీలు పెట్టడంలో సిద్ధహస్తుడిగా పేరుగాంచిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మరిన్ని రాయితీలు పొందేందుకు వీలుగా ఒప్పందంలోని అంశాలనుంచి హమాస్ వెనక్కు తగ్గుతోందని, అందువల్ల ఒప్పందం ఇంకా పూర్తిస్థాయిలో కుదరలేదని ప్రకటించడంతో ఈ ఒప్పందం అమలుపై నీలినీడలు అలముకున్నాయి. తాజాగా ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో కాల్పుల విరమణకు ముందడుగు పడింది. ఇక పూర్తిస్థాయి మంత్రివర్గం, ఆ తర్వాత ఇజ్రాయెల్ సుప్రీం కోర్టు సరేనంటే ఒప్పందం గట్టెక్కినట్టే! మూడు దశలలో అమలు కానున్న కాల్పుల విరమణ ఒప్పందం తొలి దశలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న 33 మంది బందీలను విడుదల చేస్తే, ఇజ్రాయెల్ తమ జైళ్లలో బంధించిన పాలస్తీనియన్లలో కొందరిని వదిలిపెడుతుంది. రెండో దశలో గాజానుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగుతాయి. ఆపై మూడో దశలో భాగంగా ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో గాజా పునర్నిర్మాణ కార్యక్రమం మొదలవుతుంది. రెండో దశలో చేపట్టవలసిన కార్యాచరణపై రెండు వారాల్లో మరో దఫా చర్చలు మొదలవుతాయి. తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలోని అంశాలేవీ కొత్తవి కావు. ఇవే అంశాలపై గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌ను దారికి తెచ్చేందుకు ఖతార్, ఈజిప్టు, అమెరికా దేశాలు అనేక విఫల ప్రయత్నాలు చేశాయి. మరి, ఇప్పుడే ఇజ్రాయెల్ ఎందుకు సరేనన్నట్లు? అమెరికా అధ్యక్ష పీఠాన్ని రేపు అధిరోహించబోతున్న డొనాల్డ్ ట్రంప్ తాను పదవీ ప్రమాణం చేయడానికి ముందే యుద్ధం పరిసమాప్తి కావాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అటు మిత్రదేశమైన ఇజ్రాయెల్‌ను, ఇటు ఉగ్రవాద సంస్థ హమాస్ ను హెచ్చరించిన నేపథ్యంలో నెతన్యాహూ దిగివచ్చినట్లు తెలుస్తోంది. సంకీర్ణ ప్రభుత్వాధినేతగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న నెతన్యాహూకు ట్రంప్ అధికారంలోకి వస్తే పదవీగండం తప్పదని గ్రహించి ఉండవచ్చు. ఈ ముందుచూపే నెతన్యాహూను కాల్పుల విరమణవైపు మొగ్గేలా చేసిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గాజాలో చేయవలసిన విధ్వంసమంతా చేసేశాక, 46 వేల మందికి పైగా అమాయకుల ప్రాణాలు హరించాక ఇప్పుడు ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు దిగిరావడంవల్ల గాజావాసులకు ఏం ఒరిగినట్లు? అని ప్రశ్నించుకుంటే ఏడాదిన్నరగా బాంబుదాడుల మధ్య బితుకుబితుకుమంటూ గడిపిన ప్రజలు కనీసం బయటకు వచ్చి శిథిలమైన తమ నివాసాలను చూసుకోవచ్చు. ప్రాణాలు కోల్పోయిన తమవారికోసం స్వేచ్ఛగా ఓ కన్నీటిబొట్టు విడవవచ్చు. అంతకుమించి, ఆకలిదప్పులతో అలమటించిపోతున్న తమ పిల్లలకు కాస్త తిండిపెట్టి కడుపు నింపవచ్చు. తాజాగా అమలు కానున్న కాల్పుల విరమణ ఒప్పందం వల్ల గాజాకు ప్రతి రోజూ ఇకపై 600 ట్రక్కుల ఆహార పదార్థాలు, ఇతరత్రా సాయం అందుతాయి. ఈ యుద్ధం కారణంగా 20 లక్షల మంది గాజావాసులు స్వస్థలాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఇప్పుడు వారంతా మళ్లీ స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇజ్రాయెల్ పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు దాడి జరిపి 1200 మంది ఇజ్రాయెలీలను బలిగొన్నారు. 250 మందిని బందీలుగా చేసుకున్నారు. దీంతో భగ్గుమన్న ఇజ్రాయెల్ సాగించిన ముప్పేట దాడి.. గాజావాసులకు తీరని దుఃఖాన్ని, జీవితాంతం వెంటాడే చేదు జ్ఞాపకాలనూ మిగిల్చింది. ఇప్పుడు వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అయినవాళ్లనూ, ఇల్లూవాకిళ్లనూ కోల్పోయి నడివీధిలో నిలబడిన గాజా ప్రజలను ఆదుకునేందుకు ప్రపంచదేశాలు ముందుకు రావలసిన సమయమిది. ఐక్యరాజ్యసమితితో చేతులు కలిపి, గాజా పునర్నిర్మాణానికి నడుం బిగించాలి. ఈ క్రమంలో గాజా పునర్నిర్మాణానికి 123 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించిన ఐరోపా సమాఖ్యను అభినందించాలి. ఇదే విధంగా అన్ని దేశాలూ మానవతాసాయాన్ని ప్రకటించి, గాజాను ఒడ్డున పడేసేందుకు తమ వంతు కృషి చేయాలి. మరో రెండు వారాల్లో శాశ్వత కాల్పుల విరమణ కోసం మొదలు కానున్న చర్చలు సఫలీకృతం కావాలన్నది శాంతికాముకుల, మానవతావాదుల ఆశ, ఆకాంక్ష. అది నెరవేరాలని ఆశిద్దాం.

# పెరిగిన రష్యా చమురు ఉత్పత్తులు

## ఏడాదిలోనే అత్యధిక స్థాయికి బ్లూమ్‌బెర్గ్ వెల్లడి




మాస్కో : గత వారం అమెరికా.. రష్యా ఇంధన రంగంపై కొత్త ఆంక్షలు విధించినప్పటికీ శుద్ధి చేసిన రష్యా ఇంధన ఎగుమతులు దాదాపు ఒక సంవత్సరంలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయని బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ వివరించింది. జనవరి మొదటి పది రోజుల్లో రష్యా పెట్రోలియం ఉత్పత్తుల సముద్ర రవాణా 11 నెలల గరిష్ట స్థాయికి చేరుకుందనీ, అది సగటున రోజుకు 2.5 మిలియన్ బ్యారెళు (బీపీడీ) అని విశ్లేషణ సంస్థ వోర్టెక్సా డేటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. డిసెంబర్ రోజువారీ సగటుతో పోలిస్తే ఈ పెరుగుదల 12 శాతంగా ఉందనీ, గతేడాది ఫిబ్రవరి తర్వాత ఇది అత్యధిక స్థాయిని సూచిస్తుందని సదరు వార్తా సంస్థ వివరించింది. బ్రిటన్‌తో సమన్వయం చేసుకుని అమెరికా గత వారం రష్యాపై సరికొత్త ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు రష్యాలోని ప్రధాన చమురు కంపెనీలైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్నెఫ్టెగాస్‌లను, అలాగే పాశ్చాత్య ఆంక్షలను ధిక్కరించి రష్యన్ చమురును రవాణా చేయడానికి ఉపయోగించిన డజన్ల కొద్దీ నౌకలను (వీటిని అమెరికా 'షాడో ఫ్లీట్'గా అభివర్ణించింది) లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ఆంక్షలను రష్యా ఖండించింది. వాటిని 'చట్టవిరుద్ధం' అని పేర్కొన్నది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఇవి ప్రపంచ ఇంధన మార్కెట్లను అస్థిరపరచవచ్చని హెచ్చరించారు. తాజా రౌండ్ ఆంక్షలు రష్యన్ వాణిజ్యంలో పాల్గొన్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న 180 కంటే ఎక్కువ ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకున్నాయి. ప్రధానంగా ముడి చమురు రవాణాపై దృష్టి సారించాయి. అయితే, జనవరి 1 నుంచి 10 మధ్య ఎగుమతి చేయబడిన పెట్రోలియం ఉత్పత్తులలో కేవలం నాలుగు శాతం మాత్రమే ఆంక్షలు విధించబడిన ట్యాంకర్ల ద్వారా రవాణా చేయబడ్డాయని వోర్టెక్సా డేటాలో రికార్డ్ అయింది. ఇంతకు మించి ఈ నౌకల ప్రయాణాలలో ఎటువంటి విచలనం జరగలేదని బ్లూమ్‌బెర్గ్ వివరించింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో ఇటీవలి పెరుగుదల ప్రధానంగా డీజిల్, ఇంధన చమురు ఎగుమతుల పెరుగుదల కారణంగా ఏర్పడిందని బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. డిసెంబర్‌లో ఇంధన ఎగుమతుల నుంచి వచ్చే ఆదాయాలు ముడి చమురు ఆదాయాల క్షీణతను మించిపోయాయనీ, దీనికి పెరుగుతున్న గ్యాసోలిన్ ప్రవాహాలు, మార్కెట్‌లో వాటి ధరల పెరుగుదల కారణమని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఏ)ను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ చెప్పింది. రష్యా శుద్ధి చేసిన ఇంధన ఎగుమతుల్లో దాదాపు 40 శాతం ఉన్న డీజిల్, గ్యాసోలిన్ ఎగుమతులు డిసెంబర్ స్థాయిల నుంచి 17 శాతం పెరిగి 1.08 మిలియన్ బీపీడీలకు చేరుకున్నాయి. ఇది గత ఫిబ్రవరి తర్వాత అత్యధికం. బాల్టిక్ ఓడరేవుల నుంచి వచ్చే ఎగుమతులు 50 శాతానికి పైగా పెరిగాయి. ఇది వృద్ధికి దోహదపడిందని డేటా చూపించింది. ఇంధన చమురు ప్రవాహాలు కూడా పెరిగాయి. అవి 792,000 బీపీడీలకు చేరుకున్నాయి. ఇది 19 శాతం పెరిగి, జులై, 2023 తర్వాత అత్యధిక స్థాయికి చేరుకున్నది. ఆఫ్రికాకు ఎగుమతి అయిన రష్యా చమురు ఉత్పత్తులు అత్యంత గణనీయమైన పెరుగుదలను చూశాయి.



# స్పోర్ట్స్ న్యూస్




## పాక్ గడ్డపై పొట్టి మ్యాచ్

పాకిస్తాన్, వెస్టిండీస్ జట్ల మధ్య ముల్తాన్ వేదికగా నిన్న (జనవరి 19) ముగిసిన టెస్ట్ మ్యాచ్ రికార్డుపుటల్లోకెక్కింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ గడ్డపై అత్యంత పొట్టి మ్యాచ్‌గా (బంతుల పరంగా) రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్ కేవలం 1064 బంతుల్లోనే ముగిసింది. పాకిస్తాన్ గడ్డపై అతి త్వరగా (బంతుల పరంగా) ముగిసిన టెస్ట్ మ్యాచ్ ఇదే. ఓవరాల్‌గా టెస్ట్ క్రికెట్‌లో బంతుల పరంగా అతి త్వరగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా టెస్ట్ మ్యాచ్ నిలిచింది. ఈ మ్యాచ్ 2023-24లో సౌతాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా జరిగింది. ఈ మ్యాచ్ కేవలం 642 బంతుల్లోనే ముగిసింది. ఈ మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. బంతుల పరంగా అతి వేగంగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌ల జాబితాలో తాజాగా ముగిసిన పాకిస్తాన్, వెస్టిండీస్ మ్యాచ్ 10వ స్థానంలో నిలిచింది.

**పాకిస్తాన్ గడ్డపై బంతుల పరంగా అతి పొట్టి టెస్ట్ మ్యాచ్‌లు..**

2025- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్, ముల్తాన్ (1064 బంతుల్లో ముగిసింది),1990- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్, ఫైసలాబాద్ (1080 బంతుల్లో),1986- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్, లాహోర్ (1136),2001- పాకిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్, ముల్తాన్ (1183),2024- పాకిస్తాన్ వర్సెస్ ఇంగ్లండ్, రావల్పిండి (1233)

**బంతుల పరంగా అతి వేగంగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌లు..**

624- భారత్ వర్సెస్ సౌతాఫ్రికా (2023,24, కేప్‌టౌన్) ,656- సౌతాఫ్రికా వర్సెస్ ఆస్ట్రేలియా (1931-32, మెల్‌బోర్న్),672- వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్ (1934-35, బ్రిడ్జ్‌టౌన్),788- ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా (1888, మాంచెస్టర్),842- భారత్ వర్సెస్ ఇంగ్లండ్ (2020-21, అహ్మదాబాద్),872- న్యూజిలాండ్ వర్సెస్ ఆస్ట్రేలియా (1945-46, వెల్లింగ్టన్)893- పాకిస్తాన్ వర్సెస్ ఆస్ట్రేలియా (2002-03, షార్జా),920- శ్రీలంక వర్సెస్ ఆస్ట్రేలియా (2022, గాలే),1011- జింబాబ్వే వర్సెస్ న్యూజిలాండ్ (2005, హరారే),1064- పాకిస్తాన్ వర్సెస్ వెస్టిండీస్ (2025, ముల్తాన్)ఔ,1069- బంగ్లాదేశ్ వర్సెస్ న్యూజిలాండ్ (2023-24, మీర్‌పూర్),1423- ఐర్లాండ్ వర్సెస్ జింబాబ్వే (2024, బెల్‌ఫాస్ట్)

కాగా, ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 127 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ కేవలం మూడు రోజుల్లోనే ముగిసింది. ఈ మ్యాచ్‌లో పాక్ స్పిన్ త్రయం సాజిద్ ఖాన్ (9 వికెట్లు), నౌమన్ అలీ (6 వికెట్లు), అబ్రార్ అహ్మద్ (5 వికెట్లు) 20 వికెట్లు పడగొట్టింది. వెస్టిండీస్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 137, 123 పరుగులకే పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌటైన పాక్.. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 157 పరుగులే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో విండీస్ స్పిన్నర్ జోమెల్ వార్రికన్ 10 వికెట్లు తీశాడు.

## పొట్టి ప్రపంచకప్‌లో పెను సంచలనం..
## న్యూజిలాండ్‌కు షాకిచ్చిన పసికూన

మహిళల అండర్-19 టీ20 వరల్డ్‌కప్-2025లో పెను సంచలనం నమోదైంది. పసికూన నైజీరియా పటిష్టమైన న్యూజిలాండ్‌కు షాకిచ్చింది. ఇవాళ (జనవరి 20) జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో నైజీరియా న్యూజిలాండ్‌పై 2 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. మహిళల అండర్ 19 టీ20 వరల్డ్‌కప్‌లో నైజీరియాకు ఇదే తొలి గెలుపు. మరోవైపు న్యూజిలాండ్ సీనియర్ మహిళల జట్టు ప్రస్తుత టీ20 వరల్డ్ ఛాంపియన్‌గా ఉంది. ఈ జట్టు గతేడాది పొట్టి ప్రపంచకప్‌ను సాధించింది. మ్యాచ్ విషయానికొస్తే.. గ్రూప్-సిలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో చాలా తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. వెట్ ఔట్ ఫీల్డ్ కారణంగా ఈ మ్యాచ్‌ను 13 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా 13 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 65 పరుగులు మాత్రమే చేయగలిగింది. నైజీరియా తరఫున కెప్టెన్ లక్కీ పెటీ (22 బంతుల్లో 18బీ ఫోర్, సిక్స్), మిడిలార్డర్ బ్యాటర్ లిల్లియన్ ఉడే (25 బంతుల్లో 19బీ ఫోర్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఎనిమిదో నంబర్ బ్యాటర్ ఒమోసిగో ఎగువాకున్ (4 బంతుల్లో 9 నాటౌట్‌బీ 2 ఫోర్లు) ఓ మోస్తరుగా రాణించింది. నైజీరియా ఇన్నింగ్స్ మొత్తంలో 4 బౌండరీలు, ఓ సిక్సర్ మాత్రమే నమోదయ్యాయి. న్యూజిలాండ్ తరఫున బౌలింగ్ చేసిన ఆరుగురిలో ఐదుగురు తలో వికెట్ తీశారు. అనంతరం 66 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పసికూన నైజీరియా విజయవంతంగా కాపాడుకుంది. ఛేదనలో న్యూజిలాండ్ తొలి బంతికే వికెట్ కోల్పోయినా, ఆతర్వాత నిలదొక్కుకున్నట్లు కనిపించింది. ఆ జట్టుకు చెందిన ముగ్గురు మిడిలార్డర్ బ్యాటర్లు రెండంకెల స్కోర్లు చేశారు. అయితే స్వల్ప వ్యవధిలో ఈ ముగ్గురు ఔట్ కావడంతో న్యూజిలాండ్ కోలుకోలేకపోయింది. చివరి ఓవర్‌లో 9 పరుగులు అవసరం కాగా.. నైజీరియా బౌలర్ లిల్లియన్ ఉడే అద్భుతంగా బౌల్ చేసి కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చింది. దీంతో నైజీరియా సంచలన విజయం నమోదు చేసింది. బ్యాట్‌తో రాణించిన నైజీరియా కెప్టెన్ బంతితోనూ పర్వాలేదనిపించింది. దీంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు ఆమెకే దక్కింది. ఈ గెలుపుతో నైజీరియా గ్రూప్-సి అగ్రస్థానానికి చేరుకుంది. ఈ గ్రూప్‌లో నైజీరియాతో పాటు న్యూజిలాండ్, సౌతాఫ్రికా, సమోవా జట్లు ఉన్నాయి. కాగా, ప్రస్తుత ప్రపంచకప్‌లో భారత్ నిన్ననే బోణీ కొట్టింది. గ్రూప్-ఏలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను 44 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం భారత బ్యాటర్లు 4.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 9 వికెట్ల తేడాతో గెలుపొందారు. ఈ టోర్నీలో భారత్ జనవరి 21న (మలేసియాతో) తమ తదుపరి మ్యాచ్ ఆడుతుంది. జనవరి 23న భారత్.. శ్రీలంకతో తమ చివరి గ్రూప్ స్టేజీ మ్యాచ్ ఆడుతుంది.




## 'అతడి కథ ముగిసిపోయింది.. ఇకపై టీమిండియాలో చోటు ఉండదు'

చాంపియన్స్ ట్రోఫీ-2025(%×జజ జష్ట్రుఎజూఅశీఅం ుతీశీజూష్ట్రవ% 2025)కి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఎంపిక చేసిన జట్టుపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా(%ూఖుఝంష్ట జష్ట్రశీజూతీఖు%) స్పందించాడు. స్పిన్, పేస్ బౌలర్ల విషయంలో సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థించాడు. ఏళ్లకు ఏళ్లుగా జట్టుకు దూరంగా ఉన్నవారిని.. ఎంపిక చేయకపోవడమే ఉత్తమమని పేర్కొన్నాడు. లెగ్ స్పిన్నర్ యజువేంద్ర చహల్ అధ్యాయం ఇక్కడితో ముగిసిపోయిందన్న ఆకాశ్ చోప్రా.. 'స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్ ఖేల్ కూడా ఖతమైందని అభిప్రాయపడ్డాడు. కాగా 2017లో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించింది. నాడు ఫైనల్లో టీమిండియాను ఓడించి విజేతగా నిలిచిన పాకిస్తాన్(%×అఎఖు జం ్ఖుఎఅర్ఖుఅ%).. తాజాగా నిర్వహించబోతున్న మెగా టోర్నీ ఆతిథ్య హక్కులు దక్కించుకుంది. అయితే, భద్రతా కారణాల వల్ల టీమిండియా మాత్రం తమ మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఆడనుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ శనివారం చాంపియన్స్ ట్రోఫీకి తమ జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో ఈ ఐసీసీ ఈవెంట్లో పాల్గొనే టీమ్‌లో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు.. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చోటు దక్కించుకున్నారు. మరోవైపు.. పేస్ దళంలో నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు.. మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. ఈ నేపథ్యంలో యజువేంద్ర చహల్, భువనేశ్వర్ కుమార్‌లకు అన్యాయం జరిగిందంటూ వారి అభిమానులు సెలక్టర్ల తీరును తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో కామెంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందిస్తూ.. "యుజీ చహల్ విషయం కాస్త ప్రత్యేకమైనదే. 2023 జనవరిలో అతడు చివరగా ఆడాడు. దాదాపు రెండేళ్లుగా జట్టుకు దూరంగా ఉన్నాడు. ఇక భువీ.. 10 మ్యాచ్‌లలో అతడి ప్రదర్శన చూసిన తర్వాత అతడిపై సెలక్టర్లు వేటు వేశారు. అయితే, యువీ గణాంకాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. నిలకడగా వికెట్లు తీశాడు కూడా. కాకపోతే.. ఈ టోర్నీ రేసులో అతడు వెనుకబడిపోయాడు. ఇక్కడితో అతడి కథ పూర్తిగా ముగిసిపోయినట్లే. అతడి ఫైల్ క్లోజ్ అయిపోయింది. కానీ సెలక్టర్లు ఇలా ఎందుకు చేశారో అర్థం కావడం లేదు. నిజానికి రెండేళ్ల క్రితమే? అతడి పనైపోయింది. అందుకే సెలక్టర్లు బహుశా మళ్లీ జట్టులో చోటు ఇవ్వలేదు. ఒకవేళ అతడిని ఎంపిక చేసి ఉంటే.. అది తిరోగమనానికి సూచిక అయ్యేది. ఇక భువీ మూడేళ్ల క్రితం చివరగా టీమిండియా తరఫున బరిలోకి దిగాడు. అసలు వన్డే ఫార్మాట్‌లో చాలాకాలంగా జట్టులోనే లేడు. మరి అలాంటి ఆటగాడిని అకస్మాత్తుగా మెగా టోర్నీ కోసం పిలిపిస్తే.. ఇప్పుడు సెలక్టర్లను తిడుతున్న వారే.. అతడిని ఎంపిక చేసినా.. ఇదేం తీరు అని ప్రశ్నించేవారు" అని పేర్కొన్నాడు. ఏదేమైనా యుజీ, భువీలు ఇక భారత జట్టులో చోటు దక్కించుకోలేరని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నీకి భారత జట్టు

రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా(ఫిట్‌నెస్ ఆధారంగా) మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా.

ట్రావెలింగ్ రిజర్వ్స్: వరుణ్ చక్రవర్తి, ఆవేశ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి.

## 'ఓపెనర్‌గా జైస్వాల్ రావాలి..
## టీమిండియా భవిష్య కెప్టెన్‌గా అతడికే నా ఓటు'




టీమిండియా స్టార్ శుబ్‌మన్ గిల్‌ను ఉద్దేశించి పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడిపై భారీ అంచనాలు పెట్టుకోవడం సరికాదని.. పాకిస్తాన్‌పై శతకం బాదినప్పుడు మాత్రమే గిల్ ప్రశంసలకు అర్హుడని పేర్కొన్నాడు. నిజానికి గిల్ కంటే.. యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ టెక్నిక్ బాగుంటుందన్నాడు. అదే విధంగా.. భారత జట్టు భవిష్య కెప్టెన్ ఎవరైతే బెటర్ అన్న అంశం గురించి కూడా బసిత్ అలీ ఈ సందర్భంగా కామెంట్ చేశాడు. పాకిస్తాన్ వేదికగా ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ మొదలుకానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా దుబాయ్ స్టేడియంలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌తో రోహిత్ సేన ఫిబ్రవరి 20న తమ వేట మొదలుపెట్టనుంది. ఈ క్రమంలో.. ఈ ఐసీసీ వన్డే ఫార్మాట్ ఈవెంట్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలోని ఈ టీమ్‌కు శుబ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది.

గిల్ కంటే జైస్వాల్ బెటర్

అంతేకాదు.. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను తొలిసారిగా వన్డే జట్టులోకి తీసుకుంది. ఇక వికెట్ కీపర్ల కోటాలో కేఎల్ రాహుల్‌తో పాటు రిషభ్ పంత్‌కు కూడా బీసీసీఐ చోటిచ్చింది. ఈ నేపథ్యంలో గిల్, జైస్వాల్, పంత్ పేర్లను ప్రస్తావిస్తూ.. చాంపియన్స్ ట్రోఫీలో తుదిజట్టు కూర్పు గురించి బసిత్ అలీ తన అభిప్రాయాలు పంచుకున్నాడు. "గిల్ కంటే జైస్వాల్ బిగ్ ప్లేయర్. గిల్ ఓవర్‌రేటెడ్. ఒకవేళ అతడు పాకిస్తాన్ మీద సెంచరీ కొడితే అప్పుడు అతడిని మనం ప్రశంసించవచ్చు. అయినా సరే.. నా దృష్టిలో గిల్ కంటే.. జైస్వాల్ మెరుగైన ఆటగాడు. అతడి టెక్నిక్ బాగుంటుంది. ప్రతి విషయంలోనూ జైస్వాలే బెటర్.




టీమిండియా భవిష్య కెప్టెన్‌గా అతడికే నా ఓటు

ఇక టీమిండియా భవిష్య కెప్టెన్‌గా నా ఆప్షన్ రిషభ్ పంత్ . అతడికే నా ఓటు. కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్‌కు అవకాశాలు ఉండవచ్చు. అయితే, రిషభ్ పంత్ నాణ్యమైన నైపుణ్యాలున్న ఆటగాడు. అతడిని కెప్టెన్‌ను చేస్తే వ్యక్తిగత ప్రదర్శనతో పాటు.. సారథిగానూ అదరగొట్టగలడు. టీమిండియాకు అతడికి అవసరం ఉంది" అని బసిత్ అలీ పేర్కొన్నాడు.

ఓపెనర్‌గా జైసూ, మిడిల్ ఆర్డర్‌లో పంత్

ఇక చాంపియన్స్ ట్రోఫీలో భారత తుదిజట్టు గురించి మాట్లాడుతూ.. "ఈసారి టీమిండియా ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లతో బరిలోకి దిగితే మంచిది. ఒకరు ఓపెనర్(జైస్వాల్)గా.. మరొకరు మిడిలార్డర్(పంత్)లో రావాలి. ఏదేమైనా జైస్వాల్ లేకుండా ప్లేయింగ్ ఎలెవన్ ఉండదనే అనుకుంటున్నా. అదే విధంగా.. రిషభ్ పంత్ కూడా తుదిజట్టులో ఉంటాడు. మైదానం నలుమూలలా షాట్లు బాదగల సత్తా అతడి సొంతం. కేఎల్ రాహుల్‌కు అలాంటి నైపుణ్యాలు లేవు" అని బసిత్ అలీ అభిప్రాయపడ్డాడు. కాగా టెస్టు, టీ20లో టీమిండియా తరఫున రోహిత్ శర్మకు ఓపెనింగ్ జోడీగా యశస్వి జైస్వాల్ బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

అతడి వన్డే గణాంకాలు మాత్రం అంతంత మాత్రమే

అయితే, వన్డేల్లో మాత్రం రోహిత్- గిల్ భారత జట్టు ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నారు. మరి.. చాంపియన్స్ ట్రోఫీలో కెప్టెన్-వైస్ కెప్టెన్ జోడీని విడదీసి.. జైస్వాల్‌ను ఓపెనర్‌గా పంపుతారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో బసిత్ అలీ మాత్రం గిల్‌ను కాదని.. ఇంత వరకు వన్డేల్లో అరంగేట్రం చేయని జైసూకు ఓటేయడం గమనార్హం. ఇక వన్డేల్లో గిల్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 47 మ్యాచ్‌లు ఆడిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. 2328 పరుగులు చేశాడు. ఇందులో ఆరు శతకాలతో పాటు ఓ డబుల్ సెంచరీ ఉండటం విశేషం. మరోవైపు.. పంత్ వన్డే గణాంకాలు మాత్రం అంతంత మాత్రమే. 31 వన్డేల్లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 871 రన్స్ మాత్రమే చేశాడు.

# బ్లాక్‌లో మెరిసిన ఎన్టీఆర్-నీల్ హీరోయిన్




'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాలో నిఖిల్‌కు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈ అమ్మడికి పెద్ద సినిమాలు ఏమీ పడలేదు. కానీ కన్నడంలో మాత్రం ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా ఈ అమ్మడు చేసిన సప్త సాగరాలు దాటి సినిమా రెండు పార్ట్‌లకు మంచి స్పందన దక్కింది. ఆ సినిమా రెండు భాగాలను తెలుగు ప్రేక్షకులు చూసి ఆదరించారు. అందుకే తెలుగులో ఈ అమ్మడు డైరెక్ట్ సినిమా మళ్లీ ఎప్పుడు చేస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు తెలుగులో ఈ అమ్మడు ఎన్టీఆర్‌కి జోడీగా నటించబోతుంది. / సప్త సాగరాలు దాటి సినిమాలో నటనతో మెప్పించిన ఈ అమ్మడు అందంతోనూ ఆకట్టుకుంటూ ఉంది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లోనే కాకుండా స్కిన్ షోతోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. పలు సార్లు సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఈసారి సింపుల్ అండ్ స్వీట్ అనిపించే విధంగా బ్లాక్ ఔట్ ఫిట్‌లో సందడి చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు బ్లాక్ ఔట్ ఫిట్‌లో ఈమె అందానికి ఫిదా అవుతున్నారు. బ్లాక్ డ్రెస్ ఈమెకి బాగా సెట్ అయ్యింది. గతంలో షేర్ చేసిన ఫోటోలతో పోల్చితే ఈ ఫోటోలు మరింత ఆకర్షణీయంగా ఉన్నాయంటున్నారు.అందరికీ నచ్చే కమర్షియాలిటీస్ ఉన్న సినిమా' ఎన్టీఆర్‌తో ఈమె నటించబోతుంది అంటూ నందమూరి ఫ్యాన్స్ ఈ పోటోలను తెగ షేర్ చేస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇటీవలే ఎన్టీఆర్‌తో సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రారంభించాడని, ఈ నెల చివరి వారంలో ఎన్టీఆర్ సైతం షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. అంతే కాకుండా ఎన్టీఆర్ కి జోడీగా రుక్మిణి వసంత్ నటిస్తున్నట్లుగా వస్తున్న వార్తల విషయంలో ఇప్పటి వరకు అటు నుంచి కానీ, ఇటు నుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. త్వరలోనే ఆ విషయమై అధికారికంగా ప్రకటన వస్తుందేమో చూడాలి. రుక్మిణి ఆర్మీ స్కూల్‌లో చదువుకుంది. ఎయిర్ ఫోర్స్‌లో ట్రైనింగ్ చేసింది. లండన్‌లోని బ్లూమ్స్‌బరీలోని రాయల్ అకాడమీలో నటనలో పట్టా పొందింది. యాక్టింగ్ విషయంలో విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న రుక్మిణి వసంత్ కచ్చితంగా ఎన్టీఆర్‌కి జోడీగా నటించడం ద్వారా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుందని అంతా భావిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్టీఆర్‌తో కలిసి ఈ అమ్మడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్టీఆర్‌తో సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయిలో ఈ అమ్మడు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# యానిమల్ బ్యూటీ క్లోజప్ అందాలు




త్రిప్తి డిమ్రీ సినిమా ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టి చాలా కాలం అయినా దక్కని గుర్తింపు 'యానిమల్' సినిమాతో దక్కింది. ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది. యానిమల్ సినిమాలో రణబీర్ కపూర్‌తో చేసిన సన్నివేశాల కారణంగా త్రిప్తి డిమ్రీకి ఒక్కసారిగా గుర్తింపు లభించింది. యానిమల్‌లో హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న కంటే ఎక్కువగా త్రిప్తి గురించి మీడియాలో చర్చ జరిగింది. ప్రేక్షకులు సైతం త్రిప్తి గురించి మాట్లాడుకున్నారు. అందుకే యానిమల్ విడుదల అయిన వెంటనే బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ నాలుగు ఐదు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కిన విషయం తెల్సిందే. ఇప్పటికే బాలీవుడ్‌లో త్రిప్తి నటించిన సినిమాలు బ్యాక్ టుబ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. యానిమల్ ఇచ్చిన క్రేజ్‌తో గత ఏడాది మూడు సినిమాలతో త్రిప్తి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు రెండు మూడు సినిమాలు చేస్తోంది. అవి మాత్రమే కాకుండా మరికొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తంగా త్రిప్తి జోరు మామూలుగా లేదు. ఓ రేంజ్‌లో ఈ అమ్మడు సినిమాలతో దూసుకు పోతుంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం, అంతే కాకుండా నటనతో మెప్పించేంత ప్రతిభ ఈ అమ్మడికి ఉంది. అందుకే బిజీ బిజీగా సినిమాలు చేస్తుంది. అందరికీ నచ్చే కమర్షియాలిటీస్ ఉన్న సినిమా' సినిమాలతో వచ్చిన క్రేజ్ కారణంగా సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫాలోయింగ్ విపరీతంగా పెరిగింది. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ కోసం ముద్దుగుమ్మ త్రిప్తి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఎక్కువ ఎబ్బెట్టుగా లేకుండా చాలా అందంగా కనిపించే విధంగా త్రిప్తి ఫోటోలకు ఫోజ్‌లు ఇస్తుందని అంటారు. బాలీవుడ్‌లో చాలా మంది హీరోయిన్స్‌తో పోల్చితే త్రిప్తి చాలా అందంగా ఉంటుందని, నటనతోనూ వారికంటే బెటర్‌గా మెప్పిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా క్లీ వేజ్ షో చేస్తూ క్లోజప్‌లో నడుము అందాన్ని చూపించిన ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే విధంగా ఉన్న ఈ ఫోటోలు త్రిప్తి డిమ్రీ గురించి సోషల్ మీడియాలో మరింత ఎక్కువగా చర్చ జరిగేలా చేస్తుంది. ఇంత అందం ఉండి ఇన్నాళ్లు కనిపించకుండా ఎలా ఉందంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. యానిమల్ సినిమాలో ఈమెని దర్శకుడు చూపించింది కొంచెమే అని, సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలను చూస్తూ ఉంటే మమీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలను చూస్తూ ఉంటే రింత అందంగా ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి యానిమల్ తో బ్రేక్ దక్కించుకున్న ఈ అమ్మడు తెలుగు సినిమాల్లో ఎప్పుడు నటిస్తుందో చూడాలి.



# మక్కల్ సెల్వన్ తో మున్నా భాయ్..?

బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ రాజ్ కుమార్ హిరాణి చేసిన సినిమాల్లో మున్నా భాయ్ సీరీస్ లకు సూపర్ క్రేజ్ ఉంది. సంజయ్ దత్ లీడ్ రోల్ లో వచ్చిన మున్నాభాయ్ %వీదీదీూ%, లగే రహెూ మున్నాభాయ్ సినిమాలు సూపర్ సక్సెస్ అందుకున్నాయి. ఐతే ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ మళ్లీ మున్నా భాయ్ హంగామాని ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లానింగ్ లో ఉన్నారు మేకర్స్. రాజ్ కుమార్ హిరాణి మున్నా భాయ్ 3 సినిమా కథా చర్చల్లో ఉన్నట్టు తెలుస్తుంది. సంజయ్ దత్ తోనే 3వ భాగం కూడా తీసేలా ప్లాన్ చేస్తున్నట్టు బీ టౌన్ టాక్. ఐతే ఈ సినిమాలో సౌత్ స్టార్ కూడా కీలక పాత్రలో నటిస్తాడని తెలుస్తుంది. మున్నా భాయ్ సీరీస్ లో మన సౌత్ ఇండియా స్టార్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతిని తీసుకోవాలని చర్చలు జరుగుతున్నాయట. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఎలాంటి పాత్ర ఇచ్చినా దానికి 100 పర్సెంట్ న్యాయం చేస్తాడు. మున్నా భాయ్ లాంటి సినిమాలకు అయితే ఆయన పర్ఫెక్ట్ అనిపిస్తారు. ఈమధ్య సంజయ్ దత్ సీరియస్ పాత్రలు చేస్తూ వస్తున్నారు. సౌత్ సినిమాల్లో ఆయన విలంగ్ ఆ మెప్పిస్తున్నారు. ఐతే మున్నాభాయ్ సీరీస్ తో మరోసారి ఆయనలోని కామెడీ యాంగిల్ ని చూపించాలని ఫిక్స్ అయ్యారు. రాజ్ కుమార్ కథ సిద్ధం చేయడమే ఆలస్యం సంజయ్ దత్ రెడీ అనేస్తాడని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాలో విజయ్ సేతుపతి నటించడం పట్ల సర్వత్రా ఆసక్తి ఏర్పడింది. విజయ్ సేతుపతి ఉంటే మాత్రం ఈ సినిమాకు స్పెషల్ క్రేజ్ వస్తుందని చెప్పొచ్చు. అందరికీ నచ్చే కమర్షియాలిటీస్ ఉన్న సినిమా' మున్నా భాయ్ సీరీస్ లను తెలుగులో మెగాస్టార్ చిరంజీవి చేసి హిట్ అందుకున్నారు. శంకర్ దాదా %వీదీదీూ%, శంకర్ దాదా జిందాబాద్ సినిమాలతో చిరంజీవి మున్నాభాయ్ సీరీస్ లతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఐతే ము సినిమా పాన్ ఇండియా రిలీజ్ చేస్తారా లేదా బాలీవుడ్ ఆడియన్స్ న్నాభాయ్ 3వకే పరిమితం చేస్తారా అన్నది చూడాలి. సంజయ్ దత్, విజయ్ సేతుపతి ఈ కాంబో అసలు ఊహించలేదు. కచ్చితంగా విజయ్ సేతుపతి ఈ సినిమాలో నటిస్తే ఊహించని విధంగా క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంటుంది.



# ఫిబ్రవరి వినోదాల విందు.. బాక్సాఫీస్ బరిలో క్రేజీ చిత్రాలు..!

టాలీవుడ్ లో సంక్రాంతి సినిమాలు కొత్త ఏడాదికి మంచి ఆరంభాన్ని అందించాయి. 'గేమ్ ఛేంజర్' 'డాకు మహారాజ్' 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి మూడు చిత్రాలు రిలీజైతే, వాటిల్లో రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ విజయాలు సాధించాయి. వెంకటేశ్ నటించిన 'సంక్రాంతికి..' మూవీ పొంగల్ విన్నర్ గా నిలిచింది. రాబోయే రెండు వారాల వరకూ తెలుగులో పెద్ద రిలీజులేవీ లేవు కాబట్టి, అప్పటి వరకూ సంక్రాంతి చిత్రాల సందడే కొనసాగే అవకాశం ఉంది. అయితే ఫిబ్రవరి నెలలో మాత్రం పలు క్రేజీ చిత్రాలు థియేటర్లలోకి రాబోతున్నాయి. 'తండేల్' సినిమాతో అక్కినేని నాగచైతన్య ఫిబ్రవరికి స్వాగతం పలకనున్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రం వచ్చే నెల 7వ తేదీన విడుదల కానుంది. ఇందులో సాయి పల్లవి హీరోయిన్. అల్లు అరవింద్ సమర్పణలో నిర్మాత బన్నీ వాస్ భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఒక పాట మినహా టాకీ పార్ట్ మొత్తం పూర్తయింది. ఆల్రెడీ రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాకు మంచి హైప్ తీసుకొచ్చింది. 'లవ్ స్టోరీ' తర్వాత చైతూ - సాయి పల్లవి కలిసి నటించిన ఈ చిత్రంపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా, అందమైన ప్రేమకథతో 'తండేల్' సినిమా రూపొందింది. చైతన్య తన కెరీర్ లోనే తొలిసారిగా డీగ్లామర్ క్యారక్టర్ లో, ఒక మత్స్యకారుడిగా కనిపించనున్నారు. 'బుజ్జి తల్లి' పాట చూస్తుంటే సాయి పల్లవితో చైతూ కెమిస్ట్రీ బాగా కుదిరినట్లు అర్థమవుతుంది. రాజు, బుజ్జి తల్లి పాత్రల్లో ఇద్దరూ అద్భుతమైన నటన కనబరిచారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. తెలుగుతో పాటుగా హిందీ, తమిళ భాషల్లో విడుదల కాబోతున్న ఈ చిత్రం.. వాలెంటైన్స్ వీక్ లో బ్లాక్ బస్టర్ గా నిలుస్తుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. 'తండేల్' కంటే ఒక్కరోజు ముందుగా అజిత్ కుమార్ నటించిన 'పట్టుదల' అనే డబ్బింగ్ మూవీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ముందుగా పొంగల్ కు రిలీజ్ చెయ్యాలనుకున్న ఈ చిత్రాన్ని చివరకు ఫిబ్రవరి 6న విడుదల చేస్తున్నారు. మగిళ్ తిరుమేని డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో త్రిషా కృష్ణన్ హీరోయిన్ గా నటించింది. ఇక ఫిబ్రవరి రెండో వారంలో ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న 'లైలా', 'దిల్ రూబా', 'బ్రహ్మ ఆనందం' వంటి ముచ్చటగా మూడు సినిమాలు బాక్సాఫీస్ బరిలో దిగుతున్నాయి. విశ్వక్ సేన్ నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. ఇందులో విశ్వక్ ఒక అమ్మాయి పాత్రలో కనిపించడం ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. 'క' లాంటి సక్సెస్ ఫుల్ మూవీ తర్వాత కిరణ్ అబ్బవరం నుంచి వస్తున్న సినిమా కావడంతో 'దిల్ రూబా'పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. రియల్ లైఫ్ లో తండ్రీకొడుకులైన బ్రహ్మానందం - రాజా గౌతమ్.. 'బ్రహ్మ ఆనందం' సినిమాలో తాత-మనవడిగా నటించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికైతే ఈ మూడు సినిమాల టీజర్లు ఆకట్టుకున్నాయి. లాస్ట్ ఇయర్ ఫిబ్రవరికి 'ఊరు పేరు భైరవకోన'తో హిట్టు కొట్టిన సందీప్ కిషన్.. ఈసారి ఫిబ్రవరి 21న 'మజాకా' మూవీతో అలరించడానికి వస్తున్నాడు. త్రినాథరావు నక్కిన తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తుండగా.. రావు రమేష్, అన్షు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథ్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న 'డ్రాగన్' సినిమాని కూడా ఫిబ్రవరి మూడో వారంలో థియేటర్లలోకి తీసుకురానున్నారు. హీరో ధనుష్ దర్శకత్వం వహిస్తున్న 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే తమిళ డబ్బింగ్ చిత్రాన్ని కూడా అదే రోజున రిలీజ్ చేయాలని చూస్తున్నారు.గ్ చిత్రా0 ఇక మహా శివరాత్రి స్పెషల్ గా పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయ్యాయి. వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో నితిన్ హీరోగా నటిస్తున్న 'తమ్ముడు' చిత్రాన్ని 2025 శివరాత్రికి రిలీజ్ చేస్తామని నిర్మాత దిల్ రాజు గతంలో ప్రకటించారు. అలానే బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కలిసి నటిస్తున్న 'భైరవం' సినిమాని కూడా అదే సీజన్ లో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ఆది పినిశెట్టి నటిస్తున్న 'శబ్దం' సినిమాని ఫిబ్రవరి ఆఖరి వారంలో రిలీజ్ చెయ్యాలని మేకర్స్ భావిస్తున్నారు.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620